జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

**WANTED**
LADY DATA ENTRY OPERATORS.
QUALIFICATION:
B.TECH.WITH COMMOND
IN OFFICE WORD AND EXCEL.
CONTACT: 7386222838

సంపుటి 4 సంచిక 159 | హైదరాబాద్, మార్చి 28 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# కేంద్రంపై తెలుగు రాష్ట్రాల దాడి..!

వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ, టిఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా కేంద్రంపై దాడిని మొదలు పెట్టింది. ప్రజాక్షేత్రంలో వ్యూహాలు నడిపే ప్రశాంత్ కిశోర్ ఇందుకు సంబంధించి కొన్ని సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఆ మేరకు క్రమక్రమంగా బీజేపీపై , కేంద్రంపై దాడిని పెంచేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. అయితే పూర్తి స్థాయి సమరానికి సిద్ధం కాలేదు. ఆచితూచి అడుగులు వేస్తూనే అదను చూసి కొట్టాలనుకుంటోంది. తాజాగా పార్లమెంటు సమావేశాల్లో బీజేపీని ఇరకాటంలో పెట్టే ఎత్తుగడలతో కదులుతోంది. పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి, లోక్ సభపక్షం నేత మిథున్ రెడ్డి మాటలను బట్టి చూస్తే అంశాల వారీగా విభేదిస్తామనే సంకేతాలు పంపించారు. ఇంతవరకూ అనేక విషయాల్లో కేంద్రానికి బేషరతుగా మద్దతు పలికిన వైసీపీ నాయకత్వం స్టాండ్ మార్చుకుంటోంది. ఇకపై అదేం కుదరదని చెప్పాలనుకుంటోంది. తాము ఎంతగా మద్దతిస్తున్నప్పటికీ అంతటి సానుకూలత కేంద్రం నుంచి రావడం లేదనేది వైసీపీ నేతల ఫిర్యాదు. ఇకపై బీజేపీని ఇబ్బంది పెట్టే అవకాశాలను చేజార్చుకోకూడదని తాజాగా నిర్ణయించినట్లు సమాచారం. కేంద్రంతో డీల్ చేసే విధానంలోనే మార్పులు వచ్చేశాయి. రాష్ట్ర ప్రభుత్వమే భారత్ బంద్ వంటి వాటికి మద్దతు ప్రకటించింది. కేంద్రం కొన్ని విషయాల్లో రాష్ట్రాన్ని ఏ మాత్రం ఉపేక్షించకుండా తీసి పారేస్తోందనే భావన ప్రజలతో పాటు వైసీపీ నేతల్లోనూ నెలకొంది. అవసరమైన సందర్భాల్లో దీటుగా సమాధానం



చెప్పేందుకు, నిలదీసేందుకు ఇటీవలనే అధినేత జగన్ మోహన్ రెడ్డి నుంచి ఎంపీలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. దాంతో కేంద్రాన్ని వివిధ అంశాలపై సవాల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు ఎంపీలు. అదే సమయంలో దాడిని తక్షణం ఎక్కుపెట్టినట్లుగా కాకుండా వాజపేయి పాలనతో పోలుస్తూ మోడీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే వ్యూహం అనుసరిస్తున్నారు. తిరుపతి ఉప ఎన్నిక బీజేపీ, వైసీపీ ల మధ్య వార్ కు నాంది పలకవచ్చని భావిస్తున్నారు. హిందూ భావజాలంతో కూడిన తమ అజెండాను రాష్ట్రంలో బయటికి తీసేందుకు ఈ ఎన్నికను వినియోగించుకోవాలని కమల నాథులు యోచిస్తున్నారు. గెలుపోటముల సంగతి ఎలా ఉన్నప్పటికీ పార్టీ బలపడటానికి ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టాలనుకుంటున్నారు. అందుకే జనసేన పట్టుబట్టినప్పటికీ కాదని ఈ సీటు తమకే కేటాయించుకున్నారు. అదే సమయంలో వైసీపీ కూడా అప్రమత్తమవుతోంది. బీజేపీ మతపరమైన అజెండా తో ముందుకు వస్తే భవిష్యత్తులో తలనొప్పులు తప్పవని జగన్ మోహన్ రెడ్డికి శ్రేయోభిలాషులు స్పష్టం చేశారు. దీంతో నరేంద్ర మోడీ తిరుపతి వేదికగా ఇచ్చిన ప్రత్యేక హోదా హామీని ప్రతి సందర్భంలోనూ ప్రస్తావించాలని నిర్ణయించారు. ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, పోలవరం నిధులు, రైల్వే ప్రాజెక్టుల పెండింగు వంటి అంశాలన్నిటిని ప్రచారాంశాలుగా మలచుకోవాలని వైసీపీ యోచిస్తోంది. పార్లమెంటులో నిలదీయడంతోపాటు ఆ ప్రకంపనలు తిరుపతిలో వినిపించేలా చూడాలనుకుంటున్నారు. నిజానికి వైసీపీ సర్కారు కేంద్రంలో బీజేపీకి అన్ని విధాల సహకరిస్తూ వస్తోంది. కానీ ఏపీలో బలపడాలనుకుంటున్న బీజేపీ ద్వంద్వ విధానాన్ని అనుసరిస్తోంది. కేంద్ర ప్రజా వ్యతిరేక నిర్ణయాల ప్రభావం బీజేపీ కంటే తమకే ఎక్కువ చేటు చేస్తుందని వైసీపీ నేతలు చెబుతున్నారు. గతంలో తెలుగుదేశం దెబ్బతినడానికి బీజేపీ కూడా ఒక కారణమనేది విశ్లేషకుల అంచనా. అటువంటి చేదు ఫలితం తమకు ఎదురుకాకుండా ముందుగా జాగ్రత్త పడాలనుకుంటోంది వైసీపీ. కేంద్రంలో బీజేపీ క్రమేపీ బలహీనపడే స్థితికి చేరుకుంటోందని

(మిగతా 3లో..)

## కరోనా ఎఫెక్ట్.. హెూలీ వేడుకలపై ఆంక్షలు



హైదరాబాద్,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా హెూలీ వేడుకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. హెూలీ వేడుకలకు ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కరోనా కేసులు విజృంభిస్తుండటంతో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఆంక్షలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెూలీ వేడుకలపై ఆంక్షల నేపథ్యంలో గేటెడ్ కమ్యూనిటీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే ఈవెంట్స్ ఆర్గనైజర్లకు, హాస్టల్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. మాస్కులు, భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై వెళ్లే వ్యక్తులపై, వాహనాలు, స్థలాలపై రంగులు, రంగునీళ్లు చల్లవద్దని, ద్విచక్రవాహనాలు, కార్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**నేడు, రేపు వైన్స్ షాపులు బంద్**

హెూలీ పండుగ సందర్భంగానేడు, రేపు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. హెూలీ సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు.

## బెంగాల్, అసోంలో ముగిసిన తొలివిడత పోలింగ్



దిల్లీ,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:పశ్చిమ బెంగాల్, అసోం అసెంబ్లీ ఎన్నికల్లో తొలి విడత ఎన్నికల పోలింగ్ ముగిసింది. పశ్చిమబెంగాల్‌లో 30 నియోజకవర్గాల్లో జరిగిన ఈ ఎన్నికల్లో పలుచోట్ల చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. సాయంత్రం 6గంటల వరకు బెంగాల్‌లో 79.79శాతం పోలింగ్ నమోదు కాగా.. అసోంలో 72.14శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7గంటల నుంచే పోలింగ్ ప్రారంభం కావడంతో ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. కరోనా నేపథ్యంలో మరో గంట పాటు పోలింగ్ సమయం పెంచడంతో సాయంత్రం 6గంటల వరకు ఓటర్లను అనుమతించారు.

(మిగతా 2లో..)



## తెలంగాణలో మాస్కులు తప్పనిసరి.. ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ వ్యాప్తంగా మాస్కుల వినియోగం తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీచేసింది. బహిరంగ ప్రదేశాలు, పనిచేసే ప్రదేశాల్లో, ప్రజారవాణా వాహనాల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలని పేర్కొంది. మాస్కులు ధరించని వారిపై విపత్తు నిర్వహణచట్టంలోని 51 నుండి 61 వరకు గల సెక్షన్ల కింద అదేవిధంగా ఐపీసీ 188తో పాటు ఇతర సెక్షన్ల కింద చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. మాస్క్ నిబంధన కచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

## రాష్ట్రంలో భారీగా అదనపు కలెక్టర్ల బదిలీ..




హైదరాబాద్,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో పలువురు అదనపు కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ నరసింహారెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరికి ట్రాన్స్‌ఫర్ చేసింది. మేడ్చల్ అదనపు కలెక్టర్‌గా ఉన్న కే విద్యాసాగర్‌ను బదిలీ చేసింది. ఆయనను రెవెన్యూ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. జీ. రమేశ్‌ను మెదక్, మోహన్ రావును సూర్యాపేట అదనపు కలెక్టర్లుగా నియమించింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ అడిషనల్ కలెక్టర్ పీ.రాంబాబును నిర్మల్‌కు బదిలీ చేసింది. జగిత్యాల అదనపు కలెక్టర్ రాజేశంను కుమ్రం భీంకు ట్రాన్స్‌ఫర్ చేసింది. మహబూబాబాద్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును హైదరాబాద్‌కు, జోగులాంబ గద్వాల అడిషనల్ కలెక్టర్ పీ. శ్రీనివాస్‌రెడ్డి నాగర్ కర్నూల్‌కు బదిలీ చేసింది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్న రఘురాం శర్మను జోగులాంబ గద్వాల జిల్లాకు, నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా ఉన్న మధుసూదన్ నాయక్‌ను మంచిర్యాలకు, ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ సంధ్యారాణిని వరంగల్ అర్బన్‌కు బదిలీ చేసింది. వరంగల్ రూరల్ అదనపు కలెక్టర్‌గా బీ.హరిసింగ్‌ను నియమించింది.




# పల్లె ప్రగతి మరింత పరుగులు

### కొత్త జీవో విడుదల చేసిన కేసీఆర్ సర్కార్
### మీ నిధులు.. మీ ఇష్టం
### పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

హైదరాబాద్,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:ప్రతి గ్రామానికి వేర్వేరు అవసరాలుంటాయి.. అవి అక్కడి స్థానికులకే తెలుస్తాయి. పంచాయతీలకు నిధులిస్తే వాళ్లే కూర్చుని మాట్లాడుకుని.. తమ గ్రామానికి ఏది అవసరమో నిర్ణయించుకుంటారు. వాళ్లే నిధులు ఖర్చు చేసుకుని తమ అవసరాలు తీర్చుకుంటారు. పంచాయతీల్లో జరిగే పనుల్లో అధికారుల ప్రమేయాన్ని తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది కేసీఆర్ సర్కారు. ఇకపై మీ నిధులు.. మీ ఇష్టం వచ్చిన వాటికి ఖర్చు చేసుకోవచ్చంటూ కొత్త జీవో విడుదల చేసింది.

ఇకపై గ్రామ పంచాయతీల నిధులను ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే.. గ్రామ ప్రజలు, పంచాయతీల తీర్మానం మేరకు ఖర్చు చేసుకునేలా కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీల నిధులు ఖర్చు చేసుకునేందుకు అధికారుల అనుమతులు అవసరం లేదని.. గ్రామసభలు, పంచాయతీ తీర్మానంతో గ్రామాల్లో పనులు చేసుకునే వీలు కల్పిస్తూ కీలక జీవో విడుదల చేశారు. అయితే ఆ నిధులు ఆర్థిక సంవత్సరం కేటాయింపులకు మించకుండా ఖర్చు చేయాలని జీవోలో స్పష్టం చేశారు.



కొత్త జీవోతో పల్లెలు ప్రగతిలో మరింత పరుగులు పెడతాయని పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. గతంలో డీపీవోలు, ఆపై అధికారుల అనుమతులు తీసుకోవాల్సి అవసరం ఉండేదని.. ఇప్పుడు అవసరం లేదన్నారు. గ్రామ ప్రజలతో సభలు ఏర్పాటు చేసుకుని.. పంచాయతీల తీర్మానం మేరకు గ్రామాల్లో పనులు చేసుకోవచ్చన్నారు. జీవోతో సంక్రమించిన అధికారాలను సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంచలన నిర్ణయం తీసుకున్నారని కేసీఆర్‌ను ప్రశంసించారు.

## మూర్చరోగులు కోవిడ్ టీకా వేసుకోవచ్చు

**- న్యూరాలజిస్ట్ డాక్టర్ సుమా కందుకూరి**



అమీర్ పేట్,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:మూర్ఛ వ్యాధిపై అవగాహన కల్పించడానికి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ( డబ్ల్యూహెచ్‌వో) ప్రతి సంవత్సరం పర్పుల్ డే అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు న్యూరాలజిస్ట్ డాక్టర్ సుమా కందుకూరి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్పుల్ డేను మూర్ఛ వ్యాధిపై అవగాహన కల్పించే రోజుగా జరుపుకుంటున్న నేపథ్యంలో అందుకే ప్రతి ఒక్కరూ మూర్ఛ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి. మూర్ఛవ్యాధితో బాధపడే వ్యక్తులు కోవిడ్ -19 వ్యాక్సిన్ తీసుకోవడానికి నిస్సందేహంగా ముందుకు రావాలి. అన్నారు. ఎస్ఎల్‌జి ఆస్పత్రి లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తుందని చెప్పారు. మూర్ఛ ఉన్నవారికి కోవిడ్ -19 సంక్రమించే వారికి ఎలాంటి ప్రమాదం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా నుంచి బయటపడి సాధారణ స్థితికి రావడానికి టీకాలు వేయించుకోవడం ముఖ్యం అని డాక్టర్ సుమా కందుకూరి తెలిపారు.

## విలేఖరిని దూసించడం దుర్మాగమైన చర్య

**- దుండగులను వెంటనే అరెస్టు చేయాలి**

**- అధికారులు స్పందించకుంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళన**

**- జన్నారం ప్రెస్ క్లబ్అధ్యక్షులు చిలువేరు నర్సయ్య**



జన్నారం, మార్చి 28, ప్రజాపాలన : భారత రాజ్యాంగానికి నాలుగో స్తంభం గా నిలిచిన పత్రికారంగంలో పనిచేస్తున్న ( ప్రశ్నించే గొంతుక) విలేకరులకు తెలంగాణ రాష్ట్రంలో రక్షణ కరువైందని జన్నారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరు నరసయ్య ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం మండల కేంద్రంలో టీడీసి సెంటర్లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వృత్తిరీత్యా ఫోటో సేకరించుకుని వచ్చిన మంచిర్యాల జిల్లా కు చెందిన ప్రజా పాలన బ్యూరో ఇంచార్జ్ వెంకటస్వామి పై జన్నారం మండలానికి చెందిన కొంతమంది అగ్రవర్ణాల రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన సభ్యులు ఫోన్ చేసి చంపుతా అంటూ అసభ్య పదజాలంతో మాట్లాడారని , వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనను బెదిరించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. అదేవిధంగా అయనను అసభ్యకర పదాలతో దూషించడం బాధాకరమని దీనిని జన్నారం ప్రెస్ క్లబ్ తరపున ఖండిస్తున్నామని తెలిపారు. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి లను అరెస్టు చేసి ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్రికా విలేఖరిగా ప్రజల సమస్యల కోసం వెళ్లడం వార్త సేకరించడం అది ప్రతి విలేకరి ఒక వృత్తి ధర్మం అని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో భౌతిక దాడులకు దిగడం, ఫోన్లలో బెదిరింపులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే అన్నారు . దుండగులను కఠినంగా శిక్షించాలని లేని ఎడల ఉమ్మడి జిల్లాలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గాజుల లింగన్న శీలం శేఖర్ మందపల్లి కాంతయ్య జాడి వెంకటయ్య, సత్యనారాయణ తాటి శ్రీనివాస్ కొత్త వేణుగోపాల్ గుప్తా, సతీష్,కిరణ్, మేడ మురళి, సామల లక్ష్మీరాజం, జన్నారం ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న వారికి ఆప్పన్న హస్తంలా ఆదుకుంటుంది

**టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్**



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేసిన రూ.60 వేల చెక్కును శనివారం పంచశీలకాలనీకి చెందిన కె.లక్ష్మీకి కుత్బుల్లాపూర్ గ్రామంలోని సిపిఆర్‌కాలనీలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్, అసోంలో ముగిసిన తొలివిడత పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

అసోంలో 47 స్థానాల్లో ఎన్నికలు జరగ్గా.. 72శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6గంటలకు క్యూలైన్లలో వేచి ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.

బెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్‌లో పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సల్బోని పోలింగ్ బూత్ వద్ద సీపీఎం, భాజపా మద్దతుదారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. అలాగే, మోహన్‌పూర్ పోలింగ్ బూత్ వద్ద భాజపా, టీఎంసీ వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో పోలీసులు లాఠీఛార్జి చేసి చెదరగొట్టారు. బెంగాల్‌లో ఎనిమిది విడతల్లో, అసోంలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే.

# అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి

వికారాబాద్ జిల్లా పరిగి మార్చి 27 (ప్రజా పాలన) : రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్న ఏకైక టిఆర్ఎస్ ప్రభుత్వమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం శివారెడ్డి పేట్ కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ మానసగారి ముత్యం రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ..అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని అదేశించారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సక్రమంగా అమలు చేసిన ఘనత సిఎం కేసిఆర్ కు దక్కుతుందని పేర్కొన్నారు. ఇంతకు ముందు రైతులకు ఆరు గంటల కరెంట్ మాత్రమే ఇచ్చేవారని గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఇరవై నాలుగు గంటల కరెంట్ రైతులకు ఉచితంగా ఇస్తున్నామని వివరించారు. శివారెడ్డిపేట్ పిఏసిఎస్ చైర్మన్ మాసనగారి ముత్యంరెడ్డి మాట్లాడుతూ..అవసరమగు పంట రుణాలను రైతులు తీసుకోవచ్చని వివరించారు. రైతులు ఇంతకు ముందు తీసుకున్న రుణాలను చెల్లిస్తే కొత్త రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాబోవు వర్షాకాలం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



నాటికి రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు తీసుకెళ్ళవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రమోదిని రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పావగారి విజయ్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండు ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ ముత్తహార్ షరీఫ్, సర్పంచులు, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శూర్ణకర్ణ రెడ్డి



బాలాపూర్ :( ప్రతినిధి) ప్రజా పాలన : భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కమిటీ లో యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామిడి శూరకర్ణ రెడ్డిని నియమించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అల్మాస్ గూడ గ్రామ నందు బిజెపి పార్టీలో గతంలో గ్రామ అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, జిల్లా స్పోర్ట్స్ సేల్ కన్వీనర్గా బిజెపి పార్టీనీ బలోపేతానికి కృషి చేసిన రామిడి శూర్ణ కర్ణ రెడ్డి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులగా అవకాశం కల్పిస్తున్న, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు భాను ప్రకాష్, బిజెపి జాతీయ నాయకులు పేరాల శేఖర్ రావు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బిజెపి నేతల సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించినందుకు రథసారథి అయినటువంటి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గారి నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ ని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పని చేస్తానని మనస్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరికి నాకు సహకరించిన పార్టీ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజలి శ్రీరాములు యాదవ్, బి జె వై ఎం మండల అధ్యక్షులు కార్పొరేషన్ అధ్యక్షులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ బ్రహ్మోత్సవాలలో 16 ఎడ్లబండ్ల పోటీ

**సర్పంచ్ మెరుగు కొమురయ్య,- రైతు బంధు కోఆర్డినేటర్ ఎలుక రాజు**



వెల్గటూర్, మార్చి 27(ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామ శ్రీ నాగ వల్లి లక్ష్మీ నరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు ప్రాబోదిగా, విశ్వక్సేన వీధి, ఛతు: స్థానార్చన: శకట ఉత్సవము వైకుంఠ పార్షద హెూమం బలిహరణం, ప్రణవభీజమూలహెూమం ఉబయ వేదాంత సూర్య పంచాంగ కర్త శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాఆచార్యుల శిష్యులు సింహాచలం రేవంత్ ఆచార్య, దిలీప్ ఆచార్య, స్థానాచార్యులు తిరునాహారి శ్రీనివాసాచార్య, ఆలయ అర్చకులు జగన్నాథం శ్రీనివాసాచార్య, జగన్నాథం నరసింహస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం తరఫున ఆలయ పాలకవర్గం ఎడ్లబండ్ల పోటీ నిర్వహించారు. ఎడ్లబండ పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన షేక్ బాషా మీడియాకు వెల్గటూర్ రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ ఎలక రాజు పావు తులం బంగారం బహుమతిగా ఇచ్చారు. అదేవిధంగా రెండో బహుమతి పొందిన వెంకట శివన్ షేర్ కు కుమ్మరి రాజన్న కిషన్ రావు పేట 8 తులాల వెండి బహుమతిగా ఇచ్చారు, మూడో బహుమతి పొందిన పత్తిపాక బుచ్చన్న కు బత్తిని నాగరాజు నాలుగు తులాల వెండి బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పూదరి రమేష్, కార్యదర్శి అల్లునూరి సతీష్, సర్పంచ్ మెరుగు కొమురయ్య, ఉప సర్పంచ్ పూదరి రాజేందర్, ఎం.పీ.టీ.సీ సప్న జ్యోతి రాజు, ధర్మ కర్తలు దాసరపు రామచంద్రరావు, అన్నమనేని గజేంద్ర రావు, గౌరీ లక్ష్మీనారాయణ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు నక్క హనుమాడ్లు, పులి ఎల్లయ్య దావన పెల్లి రమేష్ భోగి సాగర్, బావనపెల్లి హరీష్, పులి ప్రశాంత్, అలుగునూరి మల్లేశం, శ్రియఃజగన్నాథ వేదపాఠశాల వేదే విద్యార్థులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము అర్చకులు నిర్వహించారు.

## దంతాలపల్లి పోలీస్ వారి ఆద్వర్యంలో సీ సీ కెమెరాల ఏర్పాటు, నేరాల నియంత్రణ పై అవగాహన సదస్సు



మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం ప్రజా పాలన : దంతాలపల్లి మండల కేంద్రం లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో దంతాలపల్లి %వా×% బానోతు వెంకన్న ఆధ్వర్యంలో సీ సీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి వివిధ గ్రామాల సర్పంచులను, %వీుజ% లను నాయకులను ముక్యులుగా ఆహ్వానించారు. ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి ముఖ్య అతిధిలు %వాఆ% కరుణాకర్ గారు, జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఒక సీ సీ కెమెరా వంద మందితో సమానం మనం ఎదో ఒక ఉరికి వరుసగా రెండు,మూడు రోజులు వెళ్ళినప్పుడు దొంగతనాలు జరగటం జరుగుతుంది. అలాంటపుడు సీ సీ లు పెట్టడం వలన ఈ దొంగతనాలు నివారించవచ్చు. మనం అందరిని గుడ్డిగా నమ్మడం వలన కూడా దొంగ తనాలు, చైన్ స్నేకింగ్ లు కిడ్నప్ లు జరుగుతున్నాయి. ఇలాంటివి జరుగకుండా కెమెరాలు పెట్టడం వలన నేరాలు నియంత్రణలో ఉంటాయి. మనం రోజు పేపర్ చదవటం వలన కూడా మనకు నేరాలపై అవగాహన కలుగుతుందని మనము అన్ని విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని జాగ్రత్తతో పాటు సీ సీ కెమెరాలు అన్ని గ్రామాల్లో పెట్టుకోవడం చాలా మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు %వీుజ% లు నాయకులు తదితరులు లాల్గొన్నారు.





## వైద్య సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 ( ప్రజా పాలన ) : వైద్యులు తప్పనిసరిగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య శాఖలో అమలులో ఉన్న పథకాల గురించి చర్చించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు కోవిడ్-19 గురించి అవగాహన కల్పించాలన్నారు.

## ప్రైవేటు అధ్యాపకులకు ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వాలి:బీజేపీ

**ఎస్టీ మోర్చా నాయకుడు దేవావత్ భరత్ సింగ్**



ఆమీర్ పేట్,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:ఈ కరోనా సమయంలో విద్యాసంస్థలు మూసివేత కారణంగా కుటుంబ పోషణ భారంగా మారి అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల అధ్యాపకులకు కనీస వేతనం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు బీజేపీ ఎస్టీ మోర్చా నాయకుడు దేవావత్ భరత్ సింగ్.బాపునగర్ బస్తీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకసారి లాక్ డౌన్ కారణంగా వీధిన పడిన కుటుంబాలు రెండవ సారి విద్యాసంస్థలు మూసివేత కారణంగా దయనీయ పరిస్థితులలో ఉన్నాయని ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన భాద్యత ప్రభుత్వానిదే అన్నారు. ప్రైవేటు అధ్యాపకులకు కనీస వేతనం ప్రకటించాలని బీజేపీ ఎస్టీ మోర్చా డిమాండ్ చేస్తుందని తెలిపారు.

## స్థానిక కార్పొరేటర్ కు కాలనీ వాసులు కలిసి మీర్ పేట్ కార్పొరేషన్ మేయర్ కు వినతి

బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన : లక్ష్మీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి కార్పొరేషన్ మేయర్ కు, స్థానిక కార్పొరేటర్ కు వినతి సమర్పించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7వ డివిజన్ లో లక్ష్మీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్య నారాయణ రావు , సెక్రెటరీ గట్టు నరసింహ్మ, అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు కలిసి కార్పొరేషన్ కార్పొరేటర్ సిద్దల బీరప్ప సమక్షంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి గారికి కార్పొరేషన్ కార్యాలయంలో ఆ కాలనీలో ఉన్న పార్క్ స్థలాలను అక్రమాలకు ఆక్రమణ పాల్పడిన పార్కుస్థలం గురించి అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. వెంబడి స్పందించిన ప్రజా ప్రతినిధులు పార్క్ గురించి వారు తగు చర్యలు వేగంగా తీసుకుంటామని తెలిపారు.






# 45 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి కొవిడ్-19 వ్యాక్సినేషన్





బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన : మళ్లీ కరోనా మహమ్మారి వ్యాధి విస్తరిస్తున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా వ్యాక్సినేషన్ చేయించుకోవాలిని 2 కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్లు పిలుపునిచ్చారు. మీర్ పేట్ జనప్రియ మహానగర్ సమీపంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొవిడ్-19 వ్యాక్సిన్ ను 45 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఎలాంటి సర్టిఫికెట్స్ అవసరం లేకుండా డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు కార్పొరేషన్లో మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేషన్ కార్పొరేటర్ల చే శనివారం నాడు ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను కరోనా నుండి రక్షించే చర్యల్లో భాగంగా 45 సంవత్సరాలు వయస్సు పైబడిన ప్రజలకు కోవిడ్ వాక్సిన్ ఇచ్చే కార్యక్రమాన్ని బాలాపూర్ మండలం పరిధిలోని లెనిన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించడం జరిగింది. దిప్ లాల్ ఫస్ట్ డోర్స్ వ్యాక్సిన్ వైద్యుల పర్యవేక్షణలో తీసుకున్నారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.... మళ్ళీ కరోనా విస్తరిస్తున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఎలాంటి అపోహాలు పెట్టుకోకుండా వాక్సినేషన్ చేయించుకోవాలని అందరూ ఆదేశాలతో పిలుపునిచ్చారు. అనంతరం డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్, కార్పొరేటర్లు ముత్యాల కృష్ణ, రామోజీ అమిత శ్రీశైలం చారి, జెనిగే భారతమ్మ కొమరయ్య వ్యాక్సినేషన్ తీసుకున్నారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మొత్తం 57 మంది ఈ ఉచిత వాక్సిన్ వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, అనిత ప్రభాకర్, అధికారులు డీపీవో నర్సింగ్ రావు, బీఎంసీ కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, హెల్త్ సెంటర్ వైద్యులు శ్రీనివాస్, వైద్యాశాల సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నెలలు నిండని పసికందుకు పునర్జన్మ

**మెడికవర్ వైద్యుల సంరక్షణ లో 550 గ్రాములనుండి 2.5 కేజీల బరువు పెరుగుదల**





శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గర్భస్థ మధుమేహం , హైపోథైరాయిడిజం తో ఉన్న ఒక మహిళ నవంబర్ 6 , 2020 న ఒక ఆడపిల్ల కు జన్మనిచ్చింది. కేవలం 24 వారల 5రోజులలో (నాలుగు నెలల ముందు )పుట్టిన కారణంగా అతి తక్కువ బరువు, తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చాయి . ఆ శిశువుకి సత్వర వైద్యం అందించి వెంటిలేటర్ సహాయంతో శ్వాసను అందించి ఇంక్యూబేటర్లో NICU కి మార్చారు. 3 రోజుల తర్వాత ఇంక్యూబేటర్ నుంచి బయటకుతీసి %జూహ్రా% (కంటిన్యూయస్ పాజిటివ్ ఎయిర్ వే ప్రెషర్)తో శ్వాసను అందించారు, కొన్ని వారల తర్వాత ప్రెషర్ ను మెల్లగా తగ్గిస్తూ వచ్చారు. హై ఫ్లో నాసల్ కాన్యులా (%ఎఖీచీజ ), జూహ్రా% సహాయంతో శిశువు స్వంతంగా శ్వాస తీసుకోవడం ప్రారంభించింది. పుట్టిన రెండు రోజుల తర్వాత నుంచి ఫ్లూయిడ్స్ ,ఆంటీ బయోటిక్స్ , ట్యూబ్ ద్వారా పాలు ఇవ్వడం వంటివి మెల్లగా పెంచుతూ వెళ్లారు. ఈ సమయంలో శిశువుకి గ్రీనిష్ స్టమక్ (జీర్ణ వ్యవస్థలో ఇన్ఫెక్షన్ ) వచ్చింది , వెంటనే శిశువుకి ఫీడింగ్ ఆపివేసి అధిక మోతాదులో ఆంటీ బయోటిక్స్ ఇచ్చి ఇన్ఫెక్షన్ ను నయం చేసారు మెల్లగా నోటి ద్వారా ఆహారం తీసుకోవడం మొదలుపెట్టింది , ఇప్పుడు పూర్తిగా నోటి ద్వారా ఆహారం(ఫ్లూయిడ్స్ ,ఫీడింగ్ ) తీసుకునే స్థితికి వచ్చింది. ఇప్పుడు శిశువు క్రమంగా మల మూత్రాల విసర్జన చేస్తున్నది. పుట్టిన మొదటి రోజే CRP పాజిటివ్(ఇన్ఫెక్షన్) ఉంది. %జూఖీ% పద్దతి ద్వారా దీనిని కనుగొని చికిత్సనందించారు. మొదటి రోజుల్లో కాల్షియం , సోడియం తక్కువ ఉండడం వంటి కొన్ని మెటబాలిక్ సమస్యలు ఉత్పన్నమయ్యాయి , కామెర్లను ఫోటో థెరపీ ద్వారా నయం చేసారు . ప్రీ మెచ్యూర్ అనీమియా వచ్చే అవకాశం ఉన్నందున ఎర్ర రక్తకణాలను ఎక్కించారు. కన్ను , గుండె , మెదడు పనితీరుని ప్రతిరోజు పర్యవేక్షించారు. కొద్దీ రోజుల వ్యవధిలోనే అవయవాలు అన్ని సక్రమంగా పనిచేయడం మొదలుపెట్టాయి. డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె మాట్లాడుతూ , మెడికవర్ లో 24 వారాల శిశువు శిశువు మొదటి సారి జన్మించింది. ఆ శిశువు ఆరోగ్య సంరక్షణ మాకు , మా సిబ్బందికి ఒక సవాలు అనే చెప్పవచ్చు . అయినప్పటికీ మా వైద్య , నర్సింగ్ సిబ్బంది చొరవతో పాపను కాపాడగలిగాం . దీనికి సహకరించిన వైద్య సిబ్బందికి , నర్సింగ్ సిబ్బందికి , శిశువు తల్లితండ్రులకు , బ్లడ్ బ్యాంకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా మంజులా అనగాని , వైస్ ప్రెసిడెంట్ నీరజ్ లాల్ , డా నవిత , డా శ్రీకాంత్ రెడ్డి , డా జనార్దన్ రెడ్డి, డా శశిధర్ (సెంటర్ హెడ్ ) , డా రాకేష్ (మెడికల్ డైరెక్టర్ ) పాల్గొన్నారు .

## ప్రతి ఒక్కరు జ్యూట్ బ్యాగులనే వాడాలి:టిఆర్ఎస్ యువ నాయకులు కె.పి.విశాల్‌గౌడ్



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) :ప్లాస్టిక్‌ను నివారించేందుకు ప్రతి ఒక్కరు జ్యూట్ బ్యాగులనే వాడాలని టిఆర్ఎస్ యువ నాయకులు కె.పి.విశాల్‌గౌడ్ అన్నారు. శనివారం జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీపిఆర్ కాలనీలో గల ఆయన నివాసంలో మల్టీ నేషనల్ కంపెనీ ఫస్ట్ అమెరికాన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎఆఫ్ఎఐ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన సే నో టూ ప్లాస్టిక్ (లైట్ ఎ లైఫ్ ) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు కాటన్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజులు అన్నారు. రూ.70 లక్షలతో జగద్గిరిగుట్ట డివిజన్ చివరి బస్టాప్‌లో నిర్మించిన సిసి రోడ్డును వారితో పాటు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మంత్రి కెటిఆర్ నేతృత్వంలో నిధులకు కోరత లేకుండా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నాయకులు, మహిళ నాయకురాళ్ళు, వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ కనెక్షన్ సమస్యకు ప్రభుత్వం త్వరలోనే పరిష్కారం చూపుతుంది

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) :బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ స్థలం కేటాయింపుపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించిన సందర్భంగా శనివారం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అంబటి సునీల్‌కుమార్, సభ్యులు బాలాజీ, రత్నం, సూర్యం, రాజేందర్‌రెడ్డి, సతీష్, అమరేశ్వర రావు, శ్రీను, సూర్య, రమేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు. -అసెంబ్లీ సమావేశాలలో ప్రాగాటూల్స్ కాలనీలో బల్క్ కనెక్షన్ సమస్యపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రస్తావించిన సందర్భంగా శనివారం ప్రాగాటూల్స్ కాలనీ వాసులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఉన్న బల్క్ కనెక్షన్ సమస్యకు ప్రభుత్వం త్వరలోనే పరిష్కారం చూపుతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాగాటూల్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంపై తెలుగు రాష్ట్రాల దాడి..!

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దానికి అనేక కారణాలు చూపుతున్నారు. కరోనా ప్రభావం, సామాన్యుడి జీవితం దుర్భరంగా మారడం, పెట్రోలియం ఉత్పత్తుల వంటి వాటిలో సర్కారీ దోపిడీ వంటి అంశాలన్నీ ప్రజల్లో చర్చకు దారి తీస్తున్నాయి. వీటి ఫలితం కచ్చితంగా బీజేపీ ని దెబ్బతీస్తుంది. అందుకే వైసీపీ వంటి పార్టీలు దూరం జరగాలనుకుంటున్నాయి. అయితే నేరుగా కాకుండా బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడైన వాజపేయి పాలనను, ఆలోచనను ఆదర్శంగా చూపుతూ మోడీని నిందించాలనేది వైసీపీ ఆలోచన. అందుకే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలపై తన వ్యతిరేకతను స్పష్టంగా చెప్పేశారు విజయసాయి రెడ్డి. నిజానికి ఈ అంశంలో ఆంధ్రప్రదేశ్ కు వచ్చే నష్టమేమీ లేదు. అయినా ప్రతిపక్షాలతో సంఘీభావం ప్రకటించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది వైసీపీ. గత ఎన్నికల్లో వైసీపీ విజయానికి వ్యూహరచన చేసిన ప్రశాంత కిశోర్ వచ్చే ఎన్నికల్లోనూ జగన్ తో కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ అగ్రనాయకత్వంపై పీకే మండిపడుతున్నారు. వ్యక్తిగతంగా సైతం మోడీకి దూరమయ్యారు. బలమైన వైసీపీని కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు వినియోగించ వచ్చనేది పీకే ఆలోచనగా తెలుస్తోంది. కేంద్రంతో ఎలా వ్యవహరించాలన్న అంశంలో ఆయన విలువైన సూచనలు చేసినట్లుగా చెబుతున్నారు.లోక్ సభలో నాలుగో అతిపెద్ద పార్టీ వైసీపీ. ఆంధ్రప్రదేశ్ లో ఆ పార్టీకి వచ్చే ఎన్నికల్లో సైతం ఢోకాలేదనే వాదన వినవస్తోంది. ఈ స్థితిలో కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వైసీపీ సహకారం తప్పనిసరి. అయితే రకరకాల కారణాలతో తన బలాన్ని తానే గుర్తించలేకపోతోంది ఆ పార్టీ. ఇదే విషయాన్ని ప్రశాంత్ కిశోర్ నూరిపోశారని వైసీపీలో చర్చ నడుస్తోంది. ప్రతిపక్షాలతో గొంతు కలిపితేనే కేంద్రం జాగ్రత్తగా ఉంటుందనేది పీకే వ్యూహం. దాంతో వైసీపీ తాజాగా బీజేపీ పై గురిపెడుతోంది. పైపెచ్చు ముఖేశ్ అంబానీ, అదానీ వంటి వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవసరాలు పెరిగాయి. వారు కేంద్రం మెడలు వంచగల ఆర్థిక సామర్థ్యం ఎలాగూ కలిగి ఉన్నారు. బీజేపీ, వైసీపీల విభేదాలు పెరిగినా ప్రమాదం లేదు. కేంద్రం జోక్యం చేసుకోవాల్సి వస్తే వైసీపీ అగ్రనాయకత్వం ప్రమాదంలో పడకుండా అంబానీ, అదానీలు సహాయం చేస్తారు. న్యాయపరంగా తిమ్మినిబమ్మి చేయగల సుబ్రహ్మణ్య స్వామి సైతం వైసీపీ గూటిలోకి వచ్చేసినట్లే. మొత్తమ్మీద కేంద్రంతో ఢీకొన్నప్పటికీ తట్టుకోగల సామర్థ్యం తమకుందనేది వైసీపీ నాయకత్వం గుర్తించింది. ఫలితంగానే స్టాండ్ మార్చుకుంది.

## నిజామాబాద్ జిల్లాలో మహిళ దారుణ హత్య

నిజామాబాద్: జిల్లాలోని మోర్తాడ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని మహిళను దుండగులు దారుణంగా హత్య చేశారు. స్థానికుల సమాచారంతో సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆ స్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## సీఎం వ్యక్తిగత కార్యదర్శినంటూ నిరుద్యోగికి టోకరా

హైదరాబాద్: ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శినని నమ్మిస్తూ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చిన నిరుద్యోగులను బుట్టలో వేసుకుని , వారి వద్ద నుండి డబ్బులు దండుకుంటున్న వ్యక్తిపై పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఘట్కేసర్ మండలం పోచారం గ్రామానికి చెందిన బాధితుడు బద్రీనారాయణ నిరుద్యోగి. కొంతకాలం క్రితం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చిన బద్రీనారాయణకు సుధాకర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శినని పరిచయం చేసుకున్నాడు. విద్యార్హతను బట్టి ఎస్సై ఉద్యోగం ఇప్పిస్తానని సుధాకర్ నమ్మబలికాడు. అందుకు 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. బాధితుడు బద్రీనారాయణ రెండు విడతలుగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యలయం వద్ద రూ. 15 లక్షలు చెల్లించాడు. నియామక పత్రం ఇంటికి వస్తుందని నిందితుడు సుధాకర్ నమ్మబలికాడు. రోజులు గడుస్తున్నా నియామక పత్రం రాకపోవడంతో సుధాకర్‌కు ఫోన్ చేయగా పోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు బద్రీనారాయణ శనివారం పంజగుట్ట పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 28, మార్చి 2021

# ఏదీ అలనాటి స్వేచ్ఛా చింతన?

రామ్‌మోహన్ రాయ్ నుంచి అంబేద్కర్ దాకా ఎంతోమంది సాంఘికసంస్కర్తలు తమ దేశస్థులను కాలం చెల్లిన సంప్రదాయాల భారం నుంచి విముక్తం చేసేందుకు నిరంతర కృషి చేశారు. ఆ సంస్కర్తల కృషి భారత రాజ్యాంగ రూపకల్పనతో ఒక సమున్నత స్థితికి చేరింది. వీరివలే కాకుండా ఆరెస్సెస్ సిద్ధాంతకర్తలు ఇతర సంస్కృతులు, దేశాల నుంచి హిందువులు నేర్చుకునేది ఏమీ లేదని భావిస్తారు. 'విశ్వగురువు' హిందువులే అన్న ఆత్మస్తుతి గోల్వాల్కర్ మొదలు సంఘ్ సైద్ధాంతికుల రచనలన్నిటా పరివ్యాప్తమై ఉన్నది.

నేను ఏమిటి? ఆసియా సంస్కృతికి చెందిన వాడినా? యూరోపియన్ నాగరికత అనుయాయినా? లేక అమెరికా జాతీయుడినా? విభిన్న వ్యక్తిత్వాల ఆసక్తికరమైన సమ్మేళనం ఒకటి నాలో విలసిల్లుతున్నట్టు అనుభూతి చెందుతున్నాను'

–స్వామి వివేకానంద

సంస్కర్త జ్యోతిరావు పూలే 1873లో కులవ్యవస్థపై ఒక తీవ్ర విమర్శను వెలువరించారు. 'గులాంగిరి' అనే ఆ సుప్రసిద్ధ విమర్శాగ్రంథాన్ని ఆయన మరాఠీ భాషలో రచించారు. అయితే అంకితంను ఆంగ్లంలో రాశారు. బానిసత్వాన్ని నిర్మూలించే లక్ష్యానికి 'ఉదాత్త, నిస్వార్థ, ఆత్మత్యాగంతో నిబద్ధమైన అమెరికా సుజనుల' పట్ల గౌరవాదరాలను పూలే ఆ అంకితంలో వ్యక్తం చేశారు. అమెరికాలో జాతి సమానత్వ సాధనకు సంస్కర్తలు చూపిన నిష్ఠ, 'బ్రాహ్మిణ్ బానిసత్వ బంధనాల నుంచి శూద్రసోదరులను విముక్తపరిచేందుకు కృషి చేస్తున్న భారతీయులకు' ఒక ఉత్కృష్ట ఉదాహరణగా స్ఫూర్తి నివ్వగలదనే ఆశాభావాన్ని పూలే వ్యక్తం చేశారు. విదేశీ విధ్వంసక భావజాలానికి వ్యతిరేకంగా భారతీయులను హెచ్చరిస్తూ పార్లమెంటులో ప్రధానమంత్రి ప్రసంగం గురించిన వార్తలను చదివినప్పుడు నాకు జ్యోతిరావు పూలే 'అంకితం' మాటలు గుర్తుకొచ్చాయి. అన్నీ ఒక్కడై పోరాడిన సంస్కర్త విశాల విశ్వజనీన భావాలు ఒక వైపు, భారత్‌లో అత్యంత శక్తిమంతుడైన వ్యక్తిలో విదేశీయుల పట్ల ఒక మానసిక రుగ్మతగా పెచ్చరిల్లిన విముఖత మరోవైపు– ఈ వాస్తవాలు విశదం చేస్తున్నదేమిటి? స్వతంత్ర జాతిగా, సమస్త రంగాలలోనూ గర్వకారణమైన విజయాలతో సాగు తున్న వర్తమానంలో కంటే పరాయిపాలనలో మగ్గిపోతున్నప్పుడు మాత్రమే హిందూ చింతన స్వేచ్ఛగా, మానవ విశ్వమంత విశాల దృక్పథంతో వర్ధిల్లిందని స్పష్టమవుతోంది. 19వ శతాబ్దంలోనూ, ఇరవయ్యో శతాబ్దం పూర్వార్ధంలోనూ హిందూసమాజ నాయకులకు తమ మహోన్నత మత సమూహపు బలహీనతలు, దౌర్బల్యాలు ఏమిటో బాగా తెలుసు. హిందువులను బాధిస్తున్న అశక్తతలు గణనీయంగా తమకు తాము విధించుకున్నవనే సత్యం కూడా వారికి బాగా తెలుసు. మన వైఫల్యాలకు కారకులు విదేశీ వలసపాలకులే అని నిందించడం సహేతుకం కాదు. ఏమైనా ఈ దౌర్బల్యాల నుంచి బయటపడి, సంక్లిష్ట, పరస్పరాధారిత, సదా మారుతున్న ప్రపంచం విసురుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు హిందువులు అంతర్గత, బాహ్య విమర్శకుల వివేచనా యుత వాణిని విధిగా వినవలసి ఉందని ఆనాటి పునరుజ్జీవోద్యమకారులు నిండుగా విశ్వసించారు. ఆధునిక హిందూ సాంఘిక సంస్కరణల సంప్రదాయం రామ్‌మోహన్ రాయ్‌తో ప్రారంభమయింది. వర్తమాన హిందూత్వవాదులు విశ్వసిస్తున్నట్లుగా హిందువులు స్వచ్ఛమైన, పరిపూర్ణమైన మానవులని, దోష రహితులని రామ్‌మోహన్ రాయ్, ఆయన సమకాలికులు భావించలేదు. మూడు అంశాల ఆధారంగా హిందువులను ఆయన తీవ్రం గా తప్పుపట్టారు. అవి: మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరుతెన్నులుబీ ఆధునిక విజ్ఞానంలో కొరవడిన ఆసక్తిబీ వివేచనాశక్తిని కాకుండా మతగ్రంథాలు వెల్లడించిన విషయాలను విశ్వసించడం. హిందువుల వైయక్తిక, సామాజిక జీవితాలలోని ఈ లొసుగులను పూర్తిగా రూపు మాపేందుకు రాయ్ తన జీవితాన్ని అంకితం చేసి మహత్తర ఫలితాలను సాధించారు. రామ్‌మోహన్ రాయ్ పాశ్చాత్య దేశాలలో విస్తృతంగా పర్యటించారు. యూరోపియన్ చింతకులు, ఉద్యమకారులు, రాజనీతిజ్ఞులతో సమాలోచనలు జరిపారు. 'రాయ్ తన ప్రాచ్య సంస్కృతీ వారసత్వాన్ని ఏ మాత్రం త్యజించకుండా విశాలహృదయం, నిశితమేధతో పాశ్చాత్య జ్ఞానాన్ని అంగీకరించారని' రవీంద్రనాథ్ టాగోర్ అన్నారు. రామ్‌మోహన్ రాయ్ వలే రవీంద్రుడు కూడా బెంగాలీ అయినప్పటికీ విశాల భారతదేశంలోని ఇతర భాషా సాహిత్యాలు, సంస్కృతుల పట్ల ఆసక్తి చూపారు. అలాగే తన భారతీయ వారసత్వానికి అమితంగా గర్వించినప్పటికీ విశాల ప్రపంచంలోని వివిధ దేశాల సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి సదా శ్రద్ధాళువు అయ్యేవారు. ఆయన వాస్తవంగా విశ్వ భారతీయుడు. ఆయన శ్రద్ధా సక్తులు కేవలం ఐరోపా, ఉత్తర అమెరికాకు మాత్రమే పరిమితం కావు. జిజ్ఞాస ఆయన్ని జపాన్, చైనా, జావా, ఇరాన్‌తో పాటు లాటిన్ అమెరికాకు కూడా తీసుకుపోయింది. ఈ విస్తృత పర్యటనలు, విశ్వ స్నేహ సంబంధాల పర్యవసానంగానే ఆయన గ్రామీణ బెంగాల్‌లో విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, దానికి విశ్వభారతి అని నామకరణం చేశారు. 1920–21లో మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు. వలసపాలన నుంచి భారత్ విముక్తం కావాలని కోరుకోవడంలో రవీంద్రుడు ఎవరికీ ద్వితీయుడు కారు. అయితే సహాయ నిరాకరణోద్యమంలో విదేశీ వస్తువుల పట్ల ప్రజలలో పెచ్చరిల్లి పోతున్న విముఖత ఆయన్ని కలవరపరిచింది. 'భారతీయులుగా మనం పాశ్చాత్య నాగరికత నుంచి నేర్చుకోవలసింది చాలాఉంది. అలాగే ప్రపంచ సమున్నతికి మనం కూడా చేయవలసింది ఉంది. కనుక పాశ్చాత్యప్రపంచానికి మనం దూరం కాకూడద'ని ఆయన మహాత్ముడికి చెప్పారు. రామ్‌మోహన్ రాయ్, రవీంద్రనాథ్ టాగోర్ ఇరువురూ దార్శనికులు. తమ సొంత సంస్కృతిని, సమాజాన్ని సమున్నతం చేసుకోవాలంటే ఇతర సంస్కృతులు, సమాజాల నుంచి నేర్చుకోవలసి ఉంటుందన్న సత్యాన్ని గుర్తించిన ఉదాత్తులు. వారి సమకాలిక సంస్కర్తలు కూడా ఈ సత్యాన్ని గౌరవించారు. అమెరికాలో బానిసత్వం రద్దు, కులవివక్షలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన జ్యోతిరావు పూలేకు అదే ఒక సమున్నత స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది. పూలే భారత్ వెలుపల ఎప్పుడూ ఎక్కడా పర్యటించలేదు. అయితే ఆయన మహోన్నత వారసుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలో విస్తృతంగా పర్యటించారు. అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం ఆయనపై చెరిగిపోని ముద్ర వేసింది. పూలే వలే ఆయన కూడా అమెరికాలో నల్లజాతీయుల విషయంలోను, భారత్‌లో దళితుల విషయం లోను వ్యక్తమవుతున్న అమానుష వివక్షల్లో సమానాంతరాలు ఉన్నాయని గుర్తించారు. రామ్‌మోహన్ రాయ్ నుంచి అంబేద్కర్ దాకా, ఆ ఇరువురి మధ్యకాలంలో పూలే, గోఖలే, రవీంద్రుడు, గాంధీ, పెరియార్, కమలాదేవి ఛటోపాధ్యాయ, ఇంకా ఎంతోమంది సాంఘికసంస్కర్తలు తమ దేశస్థులను కాలం చెల్లిన సంప్రదాయాల భారం నుంచి విముక్తం చేసేందుకు నిరంతర కృషి చేశారు. వారికి తెలిసిన, వారికి అనుభవంలోకి వచ్చిన హిందూసమాజం ఏకకాలంలో అసమ, నిరక్షరాస్య, అస్వతంత్ర సమాజం. మహిళలు, అణగారిన కులాల వారి పట్ల వివక్షలను రూపుమాపడం ద్వారా తమ సమాజాన్ని సమసమాజంగా రూపొందించేందుకు వారు కృషి చేశారుబీ పాఠశాలలు, కళాశాలల్లో ఆధునిక లౌకిక విద్యను ప్రోత్సహించి, జ్ఞానాన్ని అందరికీ అందుబాటులో ఉంచడం ద్వారా తమ సమాజాన్ని విద్యావంతుల సమాజంగా మార్చేందుకు వారు పాటుపడ్డారుబీ బహిరంగ చర్చలు, సమావేశాల సంస్కృతిని పెంపొందించడం ద్వారా స్వేచ్ఛాయుత సమాజాన్ని నిర్మించేందుకు వారు నిబద్ధమయ్యారు. అవును, ఇది ఎప్పటికీ స్ఫూర్తిదాయకమైన కృషి. సంప్రదాయ బంధనాల నుంచి హిందూచింతనను, హిందూసమాజాన్ని విముక్తం చేసేందుకు అనేక తరాల సంస్కర్తల కృషి భారత రాజ్యాంగ రూపకల్పన, ఆమోదంలో ఒక సమున్నత స్థితికి చేరింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న, ముఖ్యంగా ఐరోపా, అమెరికాలోని రాజ్యాంగ భావాలు, ఆచరణలు, శాసనాల స్ఫూర్తిని భారత రాజ్యాంగం సంలీనం చేసుకుంది. ఇలా నిష్పాక్షిక వైఖరితో ఇతర రాజ్యాంగ సంప్రదాయాలను సంలీనం చేసుకోవడం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఆగ్రహం కలిగించింది. 1949 నవంబర్ తుదినాళ్ళలో రాజ్యాంగం చిత్తుప్రతిని అంబేద్కర్ సమర్పించినప్పుడు ఆరెస్సెస్ పత్రిక 'ఆర్గనైజర్' ఇలా వ్యాఖ్యానించింది: 'కొత్త భారత రాజ్యాంగంలో భారతీయం అనేది ఏదీ లేదు. ప్రాచీన భారతీయ రాజ్యాంగ చట్టాలు, సంస్థలు, పరిభాష ఆనవాళ్లు కొత్త రాజ్యాంగంలో లేనేలేవు' అదే పత్రికలో ప్రచురితమైన మరో వ్యాసం అంబేద్కర్‌ను ఆధునిక భారత దేశ మనువుగా అభివర్ణించడాన్ని తీవ్రంగా విమర్శించింది. ఈ కాలమ్‌లో నేను ప్రశంసించిన సంస్కర్తల వలే కాకుండా ఆరెస్సెస్ సిద్ధాంతకర్తలు ఇతర సంస్కృతులు, దేశాల నుంచి హిందువులు నేర్చుకునేది ఏమీ లేదని భావిస్తారు. ప్రపంచానికి బోధించడానికే హిందువులను భూమి మీదకి పంపారని వారు వాదించడం కద్దు. 'విశ్వ గురువు' హిందువులే అన్న ఆత్మస్తుతి ఎమ్ఎస్ గోల్వాల్కర్ మొదలు ఆరెస్సెస్ సైద్ధాంతికుల రచనలన్నిటా పరివ్యాప్తమై ఉన్నది. విజయానందం, మానసిక రుగ్మతల అసాధారణ మిశ్రమం ఆరెస్సెస్ ప్రపంచ దృక్పథం. ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా హిందువుల ఆధిపత్యం గురించి ప్రకటనలు చేస్తూ మరోవైపు ఇతర మతాలకు చెందిన భారతీయులు, ముఖ్యంగా ముస్లింలకు నానా కళంకాలు ఆపాదించడం కొనసాగుతోంది. భారతీయ సమాజ వైఫల్యాలలో చాలా వాటికి హిందువుల ఆలోచనలు, ఆచరణలే కారణమన్న వాస్తవాన్ని అంగీకరించేందుకు సంపూర్ణ విముఖత చూపుతున్నారు. మూడు, నాలుగు దశాబ్దాలుగా ఆరెస్సెస్ అధికార ప్రాభవం, ప్రభావం అమితంగా పెరిగాయి. అయితే హిందూమనస్సు స్వేచ్ఛాలోచన, ఆత్మవిమర్శ, ఆత్మపరిశీలనా సామర్థ్యం కుంచించుకు పోతోంది మన రాజకీయ, సంస్థాగత జీవితంలో బీజేపీ, ఆరెస్సెస్ ఆధిపత్యం గణనీయంగా పెరిగింది. హిందూ మనస్సు సంకుచితత్వంలోకి జారిపోవడం ప్రభుత్వ ఉన్నతస్థాయిలో స్పష్టంగా గోచరమవుతోంది. కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు వైజ్ఞానిక వాస్తవాల కంటే మూఢ విశ్వాసాలకు ప్రాధాన్యమివ్వడం, స్త్రీల స్వతంత్రతను తిరస్కరించడం, తరచు పాశ్చాత్య దేశాలకు వ్యతిరేకంగా వాగాడంబరం ప్రదర్శించడం మొదలైన వాటిలో ఆ సంకుచితత్వం ప్రతిబింబిస్తోంది. ఇక సంఘ్‌పరివార్ అధిక్రమంలోని అట్టడుగుస్థాయిలో ఈ పరిణామం, సమాజంలోని అన్యాయాలను ఎదిరిస్తూ సత్యాలను వెల్లడిస్తున్న పాత్రికేయులు, కళాకారులు, రచయితలు, సినిమాస్రష్టలపై దాడుల రూపేణా వ్యక్తమవుతోంది. విమాన ప్రయాణాలు లేని, ఇంటర్నెట్ కనుగొనబడని 19వ శతాబ్దిలో సహస్ర యోజనాల దూరంలో ఉన్న ఒక దేశంలోని సామాజిక విమోచన ప్రక్రియను అధ్యయనం చేసేందుకు జ్యోతిరావు పూలే మానసికంగా ఆ ప్రదేశానికి చేరుకున్నారు. కాలం, దూరాన్ని అధిగమించి యావత్ప్రపం చమూ సన్నిహితంగా అల్లుకుపోయి ఉన్న ఈ 21వ శతాబ్దిలో భారత ప్రధానమంత్రి మనకు మనం సాంస్కృతిక అంతర్ముఖులం కావాలని కోరుతున్నారు! మనం ఆ విజ్ఞప్తిని లక్ష్యపెట్ట కూడదు.



## ప్రజా పోరు షురూ

దుక్కి దున్నింది లేదు
విత్తనం వేసింది లేదు
పంటపై హక్కులు మావేనంటరు
కర్షకునిపై ఉక్కు పాదం మోపుతరు
నట్టు బిగించింది లేదు
మర యంత్రం నడిపింది లేదు
పరిశ్రమలపై పెత్తనం మాదేనంటరు
కార్మిక బతుకుల బజారుకీడుస్తరు
దేశీయ సంస్థల మూసివేసి
విదేశీ పెట్టుబడుల స్వాగతిస్తరు
జాతి సంపద అప్పనంగా కాజేసి
కార్పొరేట్లకు హారతి పళ్లెం బడతరు
జన ఆకాంక్షల "జెండా" పక్కనెట్టి
సొంత "ఎజెండా" నెత్తికెత్తుకుంటరు
డెమోక్రసీని అపహాస్యం చేసి
బ్యూరోక్రసీకి పెద్ద పీట వేస్తరు
ఏకంగా దేశాన్ని అమ్మజూస్తరు
మీ రాక్షస పాలనపై విసుగెత్తి...
శ్రమశక్తులు సంఘటితమైనరు
కలాలు కదం తొక్కుతున్నరు
గళాలు పోరు పాటెత్తుకున్నరు
ధిక్కారాలు కవాతుజేస్తున్నరు
నిరసనలు వెల్లువెత్తుతున్నరు
ఎర్ర జెండాలు ఎగురుతున్నరు

..ఎ

# అమెరికన్ ప్రయోజనాలే ముఖ్యమా?

బైడెన్ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రెండు మాసాలకే అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ భారత్‌లో పర్యటనకు వచ్చారు. దీనిద్వారా రక్షణ భాగస్వామిగా, మిత్రపక్షంగా భారత్‌కు అమెరికా అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఒక సంకేతం ఇచ్చింది. ఆస్టిన్ భారత్‌కు రావడానికి ముందు జపాన్, దక్షిణ కొరియాల్లో పర్యటించారు. ఆసియాలోని ఈ రెండు దేశాలు అమెరికాకు సన్నిహితమైన మిలటరీ, వ్యూహాత్మక మిత్రపక్షాలు. ఆ తరువాతి పర్యటనకు భారత్‌ను ఎంచుకోవడం ద్వారా జపాన్, దక్షిణ కొరియాలతో సరి సమాన హోదాను భారత్‌కు ఇస్తున్నట్లు లాయిడ్ తెలియజేశారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో అమెరికా విధానానికి సంబంధించి భారత్–అమెరికా భాగస్వామ్యం మూలస్తంభంగా వుందని ఆయన అభివర్ణించారు. చైనాపై శతృత్వంతో భారత్–అమెరికా వ్యూహాత్మక పొత్తు, సైనిక భాగస్వామ్యాన్ని పటిష్టపరచుకునేందుకు బైడెన్ తన ముందున్న ట్రంప్ మాదిరే ఎక్కడ లేని ఆతృత ప్రదర్శిస్తున్నారు. క్లింటన్, బుష్, ఒబామా, ట్రంప్ వరకు వరుసగా వచ్చిన ప్రభుత్వాలన్నీ ఆసియా–పసిఫిక్ ప్రాంతం (ఇప్పుడు ఇండో–పసిఫిక్) లో భారత్‌ను మిత్రపక్షంగా చేర్చాలన్న లక్ష్యాన్ని అనుసరించాయి. ఎల్ఇఎంఓఇ (లెమోవ్), సిఓఎంసిఎఎస్ఎ (కామ్‌కాసా), బిఇసిఎ (బెకా) ఈ మూడు మౌలిక ఒప్పందాలను ఉపయోగించడం ద్వారా రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఆస్టిన్‌తో రాజ్‌నాథ్ జరిపిన సమావేశంలో అంగీకారం కుదిరింది. ఇది, అమెరికన్ మిలటరీపై భారత సాయుధ బలగాలు మరింతగా ఆధారపడేలా చేస్తుంది. అమెరికా ఇండో–పసిఫిక్ కమాండ్, సెంట్రల్ కమాండ్, ఆఫ్రికా కమాండ్‌లతో సహకారాన్ని పెంపొందించేందుకు భారత్ అంగీకరించినట్లు రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దీంతో భారత్– అమెరికా సంయుక్త కార్యకలాపాల, సమన్వయ పరిధి మరింత విస్తృతమైంది. పశ్చిమాసియా లోనూ, ఆఫ్రికా లోనూ అమెరికా ఆధిపత్య లక్ష్యాలను నెరవేర్చేందుకు మోడీ ప్రభుత్వం సుముఖంగా వున్నట్లు కనిపిస్తోంది. ఆస్టిన్ పర్యటనకు ముందుగా, చతుర్ముఖ కూటమి (క్వాడ్) లో సభ్యదేశాలైన – అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, భారత్ నేతలతో మార్చి 12న మొదటి శిఖరాగ్ర స్థాయి సమావేశం జరిగింది. అధికారిక ప్రకటన వంటివేమీ లేకుండానే, చైనాను ఎదుర్కోవడానికి క్వాడ్ వ్యూహాత్మక ఫోరమ్‌గా రూపొందుతోంది. 2020 ఏప్రిల్–మే మాసాల్లో లడఖ్‌లో సరిహద్దు ఘర్షణల తర్వాత, భారతదేశ భద్రతా ప్రయోజనాల రీత్యా చైనాను ఎదుర్కొనేందుకు క్వాడ్‌ను అవసరమైన ప్రతిఘటనా శక్తిగా చూసేవారికి ఒక విషయం స్పష్టం చేయాల్సి వుంటుంది. మోడీ ప్రభుత్వం మన:పూర్వకంగానే ఇండో–పసిఫిక్ వ్యూహంలో చేరిందనేది గమనించాల్సిన విషయం. 2017లో భారత్‌లో ఒబామా పర్యటన సందర్భంగా జారీ చేసిన జాయింట్ విజన్ (ఉమ్మడి దార్శనికత) ప్రకటనతో ఈ వ్యూహం మొదలైంది. ట్రంప్ హయాంలో క్వాడ్ పునరుద్ధరణకు ముందు కూడా లడఖ్‌లో సరిహద్దు ఘర్షణలు చెలరేగాయి. విదేశాంగ విధానం, వ్యూహాత్మక వైఖరి అనేవి ఒక దేశ ఆంతరంగిక విధానాలకు కొనసాగింపుగానే ఉంటుంది. మోడీ ప్రభుత్వం దేశీయంగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల పరిధిని పెద్దయెత్తున విస్తరించింది. అన్ని రంగాల్లోను మరింతగా ప్రైవేటీకరణ, అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడుల ప్రవేశానికి వీలు కల్పించే చర్యలు తీసుకుంటోంది. ఇటీవల బ్యాంకింగ్, బీమా రంగాలను ప్రైవేటీకరించేందుకు తీసుకుంటున్న చర్యలన్నీ అమెరికా సుదీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్లే. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ గుండుగుత్తగా ప్రైవేటీకరించడానికి సిద్ధమవుతున్నారు. చివరికి రక్షణ రంగాన్ని కూడా వదల్లేదు. 2020 సెప్టెంబరులో, రక్షణ ఉత్పత్తిలో ఎఫ్‌డిఐని ఆటోమేటిక్ రూట్ ద్వారా 74శాతానికి పెంచారు. ముందస్తు అనుమతితో వంద శాతం ఎఫ్‌డిఐని కూడా అనుమతించవచ్చు. భారత దేశంలోని కార్పొరేట్లు ఇప్పటికే రక్షణ ఉత్పత్తిలో ప్రవేశించాయి. భారత కార్పొరేట్లతో కలిసి అమెరికా ఆయుధ తయారీదారులు సంయుక్త పరిశ్రమలు స్థాపించాలని మోడీ ప్రభుత్వం ఆశిస్తోంది. లేదా నేరుగా భారత్‌లోనే ఉత్పత్తి యూనిట్లను స్థాపించాలని భావిస్తోంది. బలమైన అమెరికా సంబంధాలు కలిగిన ప్రైవేటు రంగంలో సైనిక పారిశ్రామిక సముదాయాన్ని అభివృద్ధిపరచాలని భారత్ లోని బడా బూర్జువా వర్గం ఆశిస్తోంది. ఈలోగా, ఆయుధాలు, పరికరాలకు భారత్‌ను ఒక పెట్టుబడి మార్కెట్‌గా మార్చేందుకు అమెరికా ఒత్తిడి తీసుకు వస్తోంది. అమెరికాతో సైనిక పొత్తు పెట్టుకోవడం ద్వారా మోడీ ప్రభుత్వం ఇప్పటికే అమెరికాకు గులాంగిరీ చేసే స్థితికి వెళ్లింది. దీనివల్ల భారత వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. రష్యా నుండి ఎస్–400 క్షిపణి విధ్వంసక వ్యవస్థను భారత్ కొనుగోలు చేసినట్లైతే అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించిన సిఎటిఎస్ఎ (ఆంక్షల చట్టం ద్వారా అమెరికా శత్రువులను ఎదుర్కోవడం) కింద ఆంక్షలు విధిస్తామని అమెరికా స్పష్టం చేసింది. ఇటీవలి పర్యటనలో లాయిడ్ కూడా ఇదే సందేశాన్ని చేరవేశారు. భారత్‌లో వున్నపుడు ఈ విషయాన్ని ఏదో ఒక



రకంగా చేరవేయాలని విదేశీ సంబంధాలపై సెనెట్ కమిటీ చైర్మన్ బాబ్ మెనెండెజ్ ఆయనను కోరారు. ఎస్–400 క్షిపణి వ్యవస్థనను కొనుగోలు చేసినందుకు నాటో మిత్రపక్షమైన టర్కీపై ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే ఆంక్షలు విధించింది. రష్యా పట్ల బైడెన్ ప్రభుత్వం మరింత ఘర్షణాయుతమైన, కఠిన వైఖరిని తీసుకుంటోంది. పైగా, రష్యా నుండి అధునాతనమైన క్షిపణి విధ్వంసక వ్యవస్థను భారత్ కొనుగోలు చేయడాన్ని సానుకూల దృక్పథంతో తీసుకునే అవకాశం లేదు. ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో గుత్తాధిపత్యానికై జరుగుతున్న పోరాటంలో అమెరికాకు డూప్‌గా భారత్ తయారవడాన్ని మోడీ ప్రభుత్వం అనుమతిస్తోంది. క్వాడ్ లోని ఇతర భాగస్వామ్య దేశాలైన జపాన్, ఆస్ట్రేలియాలు భారత్‌లా కాకుండా చైనాతో ఎన్ని విభేదాలున్నా ఆ దేశంతో విస్తృతంగా ఆర్థిక, వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తూనే వున్నాయి. చైనాతో పాటు, వారు ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంలో వున్నారు. ఆసియా–పసిఫిక్ ప్రాంతం లోని 15 దేశాలు ఈ భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు చేశాయి. మార్చి 18, 19 తేదీల్లో అలస్కాలో చైనా ప్రభుత్వ నేతలతో బైడెన్ ప్రభుత్వం ఉన్నత స్థాయి చర్చలు జరిపింది. ఇతర అంశాలపై ప్రతికూల వైఖరి కొనసాగిస్తూనే ఏకాభిప్రాయం వున్న రంగాల్లో చైనాతో కలిసి పనిచేయాలని అమెరికా భావిస్తోంది. ఆసియాలో అమెరికన్ ఆధిపత్య ప్రయోజనాలు నెరవేర్చేందుకు మోడీ ప్రభుత్వ సాగిలపడే వైఖరి ఆర్ఎస్ఎస్, హిందూత్వ దృక్పథం నుండి వచ్చిందే. సామ్రాజ్యవాద అనుకూల, కమ్యూనిస్టు వ్యతిరేకతే వీరి వైఖరి. ఇటువంటి వైఖరి లేదా దృక్పథం భారతదేశ జాతీయ ప్రయోజనాలకు, సార్వభౌమాధికారానికి చేటు తెస్తుంది.

# జర్నలిస్టులకు ఇండ్లు ఇప్పించుటకు 100 శాతం కృషి చేస్తా

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 ( ప్రజా పాలన ) : ప్రతి విలేకరికి ఇల్లు ఇప్పించుటకు నా శాయశక్తులా కృషి చేస్తానని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భరోసా ఇచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోని జర్నలిస్టులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను కలిసి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ..జిల్లా మంత్రి సబితా రెడ్డి సహకారంతో విలేకరులు అందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని పేర్కొన్నారు. అవసరమైతే రాష్ట్ర మంత్రి సబితా రెడ్డి విలేకరులతో కలిసి కేటీఆర్ ను కలవడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిగిందని గుర్తు చేశారు. విలేకరుల సంక్షేమం విషయంలో అందరి కన్నా ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ ఉపాధ్యక్షులు నర్సింలు వెంకటరమణ ప్రెస్ క్లబ్ సభ్యులు మహేష్ మహేందర్ రవీందర్ షఫీ ఏబిఎన్ సత్యం గైబులు శ్రీనివాస్ శ్రీకాంత్ విజయ్ శివ శంకర్ జాతక వెంకటేష్ జమీల్ ఇర్ఫాన్ రవి సుధాకర్ చుక్కయ్య వెంకట్ నాగిరెడ్డి అశోక్ ప్రవీణ్ చారి కృష్ణ చారి సంతోష్ వైద్యనాథ్ మహేందర్ జగదీష్ ప్రమోద్ విశ్వనాథ్ నస్కంటి శ్రీనివాస్ అశోక్ రాజు నమ్మని రవీందర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన గూడూరు మల్లారెడ్డి శనివారం ప్రమాదం వశాత్తు ట్రాక్టర్ పై నుండి పడిపోవడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి.అతనిని వెంటనే 108 లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

## నూతనంగా సర్టిఫికేట్ కోరకు మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 27, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లాలోని ప్రజలకు వికలాంగ ధృవీకరణ పత్రం పొందుట కొరకు మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఏరియా హాస్పిటల్ లో వైద్యున్ని సంప్రదించి గతంలో పొందిన సదరం సర్టిఫికేట్ యొక్క పరిమిత కాలం పూర్తి అయిన వారు రెనివల్ కొరకు నూతనంగా సర్టిఫికేట్ పొందుటకు స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. మంచిర్యాల జిల్లా హాస్పిటల్ లో 08-04-2021 రోజున శారీరక వికలాంగులు 50 మందికి, 15-04-2021 రోజున మూగ, చెవుడు వికలాంగులు 50 మందికి, 22-04-2021 రోజున కంటి చూపు వికలాంగులు 50 మందికి, 29-04-2021 రోజున మానసిక వికలాంగులు 50 మందికి 06-05-2021 రోజున శారీరక వికలాంగులు 50 మందికి, 13-05-2021 రోజున మూగ, చెవుడు వికలాంగులు 50 మందికి, 20-05-2021 రోజున కంటిచూపు వికలాంగులు 50 మందికి, 27-05-2021 రోజున మానసిక వికలాంగులు 50 మందికి, 02-06-2021 రోజున శారీరక వికలాంగులు 50 మందికి 10-06-2021 రోజున మూగ, చెవుడు వికలాంగులు 50 మందికి, 17-06-2021 రోజున కంటి చూపు వికలాంగులు 50 మందికి, 24-06-2021 రోజున మానసిక వికలాంగులు 50 మందికి క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి సదవకాశంను సంబందితులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అభివృద్ధి మరమ్మతు పనులకు ముందున్న కార్పొరేటర్



బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన :నాదరుగుల్ సున్నం చెరువు తూము లో నుండి లీక్ అవుతుండడంతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏ.ఈ గంగారాజు, వర్క్ఇన్స్పెక్టర్ రాంరెడ్డి స్థానిక కార్పొరేటర్ తో కలిసి పరిశీలించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9 వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సున్నపు చెరువు తూము లో నుంచి లీక్ అవుతున్న నీళ్లను గత కొన్ని రోజుల నుండి లీక్ అవుతుందని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు తెలిపారు. వాళ్లు స్పందించి అధికారులు శనివారం నాడు ఘటనా స్థలానికి వెళ్లి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏ ఈ గంగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, స్థానికులు, కార్పొరేటర్ పరిశీలించి, జెసిబి తో అట్టి పనిని సున్నపు చెరువు తూము లీక్ కాకుండా పనులు నాదరుగుల్,రగన్న గూడ ముదిరాజ్ సంఘ నాయకుల తో కలసిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి.సుధాకర్ ముదిరాజ్, బోయిని జగన్ ముదిరాజ్,బొద్రమోని శ్రీరాములు ముదిరాజ్,తిరుపతి లింగమయ్య, బి భాస్కర్,టీ సంజీవ,వై సురేష్ ముదిరాజ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో వరద నీటి సమస్యలకు వివిధ కాలనీలలో శాశ్వత పరిష్కారం





బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన : ట్రంక్ లైన్ ఏర్పాటుతో వరద నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ 21వ,22వ,41వ, డివిజన్లో ఉన్న న్యూ వెంకటేశ్వర కాలనీ, వీరమణి కాలనీ, సాయి నగర్ కాలనీ, స్థానిక కార్పొరేటర్ల లావణ్య బీరప్ప, మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, బొక్క రాజేందర్రెడ్డి ఆధ్వర్యంలో వంద కోట్ల వ్యయంతో ట్రంక్ లైన్ పనులకు శుక్రవారం నాడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి కార్పొరేషన్ టిఆర్ఎస్ కార్యకర్తల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... నా నియోజకవర్గంలోని బడంగ్ పేట్ జల్పల్లి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి గొలుసుకట్టు చెరువులు ఎన్నడు చూడని విధంగా గత సంవత్సరం భారీ వర్షాలకు వివిధ కాలనీలు నీట మునిగి అక్కడున్న ప్రజలు బాధపడిన ఇంకా కళ్ళముందు కదలాడుతున్న విషయం అందరికి తెలిసిందేనీ మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా నంది హిల్స్ నుంచి వరద నీటి ముంపు సమస్యల నివారణకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇందులో భాగంగా ట్రంక్ లైన్, వర్షపు వరదనీటి కాలవలు రెండు పాయలుగా విడదీసి వెళ్ళేటట్లు ఎంత పెద్ద భారీ వర్షం కురిసిన కాలనీలు ముంపు కు గురికాకుండా ఉండేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు.

నాణ్యత ప్రమాణాల్లో అధికారులు పరీక్షించాలని తెలుపుతూ, అతి తొందర్లో ట్రంక్ లైన్ పనులకు సంబంధించిన సిబ్బందికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి కాలనీలలో ఘన స్వాగతం పలికిన అసోసియేషన్ ల ప్రతినిధులు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి సుమన్ రావు, డి ఈ సత్యనారాయణ, ఏ ఈ కృష్ణయ్య, మున్సిపల్ అధికారులు, కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కల కామేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ఇంద్రావత్ రవి నాయక్, ముద్ద పవన్ కుమార్, గజ్జల రామ్ చందర్, జిల్లాల అరుణ ప్రభాకర్ రెడ్డి, వేముల నరసింహ్మా, బీరప్ప, నవీన్ కుమార్, కిషోర్, బీసీ సెల్ అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, జటావత్ రవి నాయక్, కార్యకర్తలు అభిమానులు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రానికి చెందిన ఎస్ కె గౌస్ పాషా ఇటీవల అనారోగ్యం బారినపడి మృతి చెందడంతో వారి కుమార్తె అనారోగ్యం పాలు కావడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తనతో 1988 పదవ తరగతి చదువుకున్న తోటి మిత్రులు 40 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శనివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిటిపాముల ప్రభాకర్,పబ్బు రఘువీర్,ఎమ్మె బాలరాజు,పిట్టల రాజు,కొండూరు భాస్కర్,బాశెట్టి శ్రీధర్,రాచకొండ కృష్ణ తడితరులు పాల్గొన్నారు.

# ఓట్లు మావి.. పదవులు మీకు

### ప్రొఫెసర్ నల్లపు వెంకటేశ్వరరావు వారి ఆధ్వర్యంలో షెడ్యూలు కులాల ఐక్యవేదిక



మధిర మార్చి 27 ప్రజా పాలన ప్రతినిధిమధిర రిక్రియేషన్ క్లబ్ లో షెడ్యూల్ కులాల ఐక్య వేదిక సభలో మాల మాదిగ ల పై జరుగుతున్న అత్యాచారాలకు నేతలకు వ్యతిరేకంగా ఉద్యమంలో భాగంగా ఏర్పాటుచేసిన ఐక్యవేదిక ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ దేశ సంపదను అన్ని కులాల మతాల ప్రజలు సమాన భాగంలో అనుభవించేలా అందరూ సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మాలా మాదిగలు వారి ఉపకులాలు ఒకే తాటిపైకి వచ్చి బహుజనుల నాయకత్వంలో ఈ దేశంలో మరియు రాష్ట్రంలో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాన్యశ్రీ కాన్షీరామ్ లా ఆశయాల ఏర్పాటు చేసుకొని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కోరుతూకులాలు మతాలు బహుజన రాజ్యస్థాపనకు కలిసిరావాలని మాల మాదిగల రాజకీయ ఉద్యమానికి బాసటగా నిలవాలని కోరుకుంటున్నాము ఖమ్మం జిల్లా మధిర మండల కేంద్రంగా మధిర రిక్రియేషన్ క్లబ్ నందు జరుగు ఐక్యవేదిక సదస్సులో మేధావులు ప్రొఫెసర్లు డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, లాయర్లు, ఉపాధ్యాయులు విద్యావంతులు విద్యార్థులు యువతీ యువకులు పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం రాష్ట్రస్థాయి కుల సంఘాలకు సమావేశాన్ని ఏర్పాటు చేసి మాల మాదిగల మధ్య ఉన్న కారణాలను పక్కనపెట్టి ఐక్య వేదిక ద్వారా ఒకే తాటిపైకి వచ్చి ఆర్థిక రాజకీయ సామాజిక అభివృద్ధి కావాలంటే అన్నదమ్ములు కలిసి ఉండి హక్కులకై పోరాడవలసిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ కులాల పై ఉన్న చిన్న చూపు మరియు అణచివేతను ఎదుర్కోవాలంటే మాల మాదిగల ప్రత్యామ్నాయ సామాజిక సమూహంగా ఏర్పాటు కావలసిన అవసరం నాయకులపై ఉంటుందని పేర్కొంటూ తెలంగాణలోని అన్ని జిల్లాలోని ప్రజలను చైతన్యం చేయుటకు ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనది అందరూ సహకరిస్తూ మాలా మాదిగలు ఉపకులాలు లక్ష్యం నెరవేర్చుటకు తోడ్పడాలని కోరుకుంటున్నాము మాల మాదిగ ఉపకులాల వారు ఈ ఐక్య ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరుచున్నాము ఈ సమావేశానికి సభాధ్యక్షులు కె కె స్టాన్లీ జోన తాన్, ప్రొఫెసర్ తిరుపతి, డాక్టర్ నల్లపు వెంకటేశ్వరరావు, దానరి చెన్నకేశవులు, పురుషోత్తము, వర్రె మరియదాసు , గ్రంధి కృష్ణ, పద్మారావు, ఎరమల రాములు, పి చర్చి, కే రాజరత్నం సి హెచ్ సందీప్ , తెలంగాణ జాగృతి అధ్యక్షుడు బొబ్బిళ్ళ పాటి బాబురావు , ఎస్ కె మస్తాన్ పాషా, ఆజాద్ చంద్రశేఖర్, టీవీ రావు, రాధాకృష్ణ, లాయర్ జ్ఞానేశ్ అలాగే ముఖ్య అతిధులు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటీన తిరుమలపురం(పీడీ) యువత



గొల్లపల్లి, మార్చి 27 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లి మండలం తిరుమల పురం(పీడీ) గ్రామ యువత అపదసమయంలో మేమున్నాం అంటూ ముందుకోచ్చారు గ్రామానికిచెందిన బీనవేని కావ్య (25) హఠన్మరరణం. కావ్య స్వామిలకు ఇద్దరు ఆడ బిడ్డలు పెద్దకూతురు అనన్య 02 రెండో కూతురు సాహిత్య 01 వీరి కుటుంబం ఆర్థిక పరిస్థితి ధయనీయంగా ఉ ఒడటంతో గ్రామా యవత కుల మతాలకు అతీతంగా ఆర్థిక చేయూత నిచ్చేందుకు ముందు కొచ్చారు . అభిమాన్య యూత్ సభ్యుల సహకారంతో నిధి సేకరణ సమాకూర్చి కుటుంబ సభ్యులకుఇద్దరు ఆడపిల్లల భవిష్యత్ అవసరాల నిమిత్తం రూ.72000 గ్రామ సర్పంచ్ రమేశ్ సమక్షంలో? అందచేశారు.ఇట్టి యూవతకు పలు గ్రామాల్లోని ప్రజలు వారి సేవలకు హర్షంవ్యక్తం చేసినారు.

## పోషణ పక్షంలోభాగంగా పౌష్టికాహారం అవగాహన కార్యక్రమం



గొల్లపల్లి, మార్చి 27 (ప్రజాపాలన ప్రతినిధి):గిత్యాల జిల్లా ?గొల్లపల్లి మండలం రంగదాముపల్లె? గ్రామంలో అంగన్వాడీ కేంద్రంఆధ్వర్యంలో పోషణ పక్వాడా పక్షములోభాగంగా అవగాహన కార్యక్రమంనిర్వహించారు. గర్భిణీలు బాలింతలు ఎదిగే పిల్లలు యుక్త వయస్సు యువతి యువకులకు యోగ ధ్యానం వాకింగ్ అభ్యాసన ప్రయోజనాలు వివరించి. ప్రతి ఇంటి ఆవరణ పరిసరాల్లో పరిశుభ్రత కల్గివుండాలి ఆడ మగ తేడా లేకుండా ఐరన్ తోకూడిన ఆహారం బెల్లం పల్లిలు పాలు గోరువెచ్చని నీరు తాజా ఆకుకూరలు కూరగాయలు పండ్లు పోషకహారాలు తప్పని సరి తినాలి ప్రతి సంధ్భంలోచేతులు సబ్బు లేదా సానిటైజర్ చే శుభ్రం చేసుకుంటు తగు జాగ్రత్తలు తీసుకుంటూ విధిగా మస్కు ధరించి కోవిడ్-19 నిబంధనలు అందరూ పాటిం చాలని అవగాహన కల్పించారూ. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ చిలుకమ్మ విఓ అధ్యక్షరాలు రాధ అంగన్వాడి టీచరు రమాదేవి ఆయా లక్ష్మీ ఆశా వర్కర్ రమ? తల్లులు గ్రాస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూరు క్రిస్టియన్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ఎన్నిక



వెల్గటూరు, మార్చి 27 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూరు మండలంలోని శాకపూర్ గ్రామంలో బేతేలు చ్చర్చి ఆవరణలో వెల్గటూరు మండల అన్ని గ్రామాల పాస్టర్ సమావేశంఅయి క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ వెల్గటూరు మండల నూతన కార్యవర్గఎన్నిక నిర్వహించారు. దైవజనులు వి. ఇస్సాక్ తిమోతి జయారాజ్ ఏలిషా ప్రభుచరణ్ డీజేఈ నెల్సన్ చంద్ పాల్ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నిక అధ్యక్షునిగా రెవరెన్ యోహాను ఉపాధ్యక్షుడు పాస్టర్ యేసుదాసు కార్యదర్శిగా రెవరెన్ ఫాదర్ యోన సంయుక్త కార్యదర్శి రెవరెన్ భేన్ని కోశాధికారి యేసుదాసు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.తమఎన్నిక కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## జగిత్యాల పారిశ్యుధ్య పనులను మెరుగు పర్చాలి:మున్సిపల్ చైర్పర్సన్ శ్రావణి

జగిత్యాల, మర్చి 27 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ పారిశుధ్య పనులను మెరుగు పర్చాలని మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య విభాగంపై నూతనంగా అమలు చేసిన పిన్ పాయింట్ ప్రోగ్రాం ఎలా జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. ఇళ్లలో నుండి చెత్త సేకరణ తడి పొడి చెత్త వేరు వేరుగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా రానున్న హెూలీ ఉగాది రంజాన్ మాసం పండుగలను పురస్కరించుకొని పట్టణంలో పారిశుధ్య పనులను మెరుగు పర్చాలన్నారు. డ్రైనేజీలన్ని శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ సోడియం హైపోక్లోరైడ్ మిశ్రమంతో పట్టణమంతా పిచికారి చేయాలన్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చైర్పర్సన్ శ్రావణి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ మారుతి ప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ రాము జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.



## మానవ సేవే మాధవ సేవ అంటూ..



మధిర,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి: అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మధిర రెస్క్యూ టీం ఆధ్వర్యంలో RK పౌండేషన్ అనాధ ఆశ్రమం రెడ్డి గార్డెన్ వెనుక మధిరలో ఏర్పాటు చేయడమైనది ఇందు నిమిత్తం రెస్క్యూ టీం చైర్మన్ దోర్నాల రామకృష్ణ జోలె పట్టుకుని ఆశ్రమం కొరకు వైరారోడ్డులో.బిక్షాటన చేస్తున్నాడు మధిర లో ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్నో అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు. నిర్వహించిన రామకృష్ణకు.. మనమందరం కలిసి మన వంతు సహాయం అందిద్దాం.. అనేక మంది వృద్ధులకు అనాధ మతిస్థిమితం లేని వారి కొరకు.. అతను చేస్తున్న కృషిలో మన వంతు పాలు పంచుకుందాం.. ముందు ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేలా రామకృష్ణను ప్రోత్సహిద్దాం దయచేసి మానవతావాదులు రామకృష్ణ కు తమ వంతు సహాయంఅందించండి.. గూగుల్ పే. ఫోన్ పే7702649709.రామకృష్ణ. దోర్నాల. కోరారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన జడ్జి



మధిర,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మార్చి 27 ప్రజా పాలన ప్రతినిధిఈ రోజు మధిర జూనియర్ సివిల్ జడ్జి శ్రీ. ధీరజ్ కుమార్ గారు సబ్ జైలను ఆకస్మిక తనఖీ చేశారు. జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడి వారి కేసు పురోగతి మరియు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గౌరవ జడ్జి గారు ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాలు మరియు వసతులు సహితం పరిశీలించారు. అనంతరం జైలు పరిసరాలు అన్నియు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ శ్రీ యన్ ప్రభాకర్ రెడ్డి గారి తో పాటు కోర్టు సిబ్బంది , లీగల్ ఎయిడ్ అడ్వకేట్ రమేష్ , సతీష్ గారు మరియు జైలు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో చెత్త బుట్టలు పంపిణీ



మధిర,మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ ఆధ్వర్యంలో ఒకటో వార్డులో తడిచెత్త,పొడిచెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలో పార్టీలకతీతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ లో ఒకటో వార్డు అభివృద్ధిలో దూసుకెళ్తుంది అని, ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ ముందుండి నడిపిస్తున్నారు అని కొనియాడారు. అనంతరం కౌన్సిలర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మొండితోక లత, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు కొటారి రాఘవరావు, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, పగిడిపల్లి కాశీ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |


# ఘనంగా ఉరుసు మహోత్సవాలు ప్రారంభం



మధిర మార్చి 27 ప్రజా పాలన ప్రతినిధి : విజయనగరం బాబామెట్టలో గల ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంలో సూఫీ మహనీయులు హజరత్ ఖాదర్ వలి బాబా వారి 62 వ మహా సూఫీ సుగంధ మహోత్సవాలు మంగళ వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దర్గా, దర్బార్ షరీఫ్ షా ముతావల్లి(ధర్మ కర్త), ఖాదర్ బాబా వారి ప్రియ శిష్యులు, సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఉరుసు మహోత్సవాలను ప్రారంభించారు. దర్బార్ నుంచి అతావుల్లా బాబా కుమారులు జాఫర్ సాధిక్, ఎండీ ఖ్వాజా మోహిద్దీన్, డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్, తాజ్ ఖాదర్ తదితరులు ప్రత్యేకంగా రూపొందించిన చాదర్, గంధం, పుష్పాలు, సుగంధ ద్రవ్యాలను ఫకీర్ల ఖవ్వాలీ, మేళ తాళాలుతో దర్గా వద్దకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. దర్గాలోని ఖాదర్ బాబా కి ప్రత్యేక ప్రార్ధనలు చేసి చాదర్ సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన జెండాను ఆవిష్కరించి ఉరుసు మహోత్సవాలు ప్రారంభమైనట్టు ప్రకటించారు. తదుపరి దర్బార్ లోని లంగర్ ఖానాలో భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. బాబాని దర్శించుకున్న ప్రముఖులు.. ఖాదర్ బాబా ఉరుసు మహోత్సవాల్లో భాగంగా దర్గా, దర్బార్ నిర్వాహకులు డాక్టర్ ఖలీల్ బాబు ఆహ్వానం మేరకు తొలి రోజు ఉత్సవాల్లో పలువురు ప్రముఖులు పాల్గొని ఖాదర్ బాబాను, ఆయన శిష్యులు అతావుల్లా బాబాను దర్శించుకున్నారు. విజయనగరం జిల్లా ఎస్పీ బి రాజకుమారి దర్బార్ ను సందర్శించారు. ఆశ్రమంలో నిర్వహిస్తున్న ఉత్సవ కార్యక్రమాలను ఖ్వాజా బాబు, ఖలీల్ బాబు తదితరులు ఆమెకు చూపించారు. అక్కడ జరుగుతున్న సేవలని వివరించారు. అతావుల్లా బాబాను దర్శించిన ఎస్పీ రాజకుమారి అతడి ఆశీర్వచనాలను పొందుకున్నారు. దర్బార్ లోని ఖాదర్ బాబా మందిరంలో ఎస్పీ బి రాజకుమారి ప్రార్ధనలు చేశారు. అనంతరం లంగర్ ఖానాలో భక్తులకు ప్రసాదం వడ్డన చేశారు. ఆమెతో పాటు డిఎస్పీ అనిల్ , పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు కుమారై అధితి గజపతి కూడా ఈ వేడుకలకు హాజరయ్యారు. బాబా ను దర్శించి ఆయన ఆశీర్వచనాలు అందుకున్నారు.

### దర్గాను సందర్శించిన ఎస్పీ రాజకుమారి





## తెలంగాణా గురుకుల ప్రతిభా కళాశాలకు ఎంపికైన మాటూర్ విద్యార్ధులు



మధిర మార్చి 27 ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఖమ్మం లో జరిగిన "స్క్రీనింగ్ టెస్ట్ -1"లో మాటూర్ హైస్కూల్ కి చెందిన లిసాదం రామకృష్ణ, వేల్పుల సందీప్‌లి లు సెలెక్ట్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదీవిసాయి కృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఉచిత ప్రతిభా కళాశాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ లెవెల్ 2 స్క్రీనింగ్ టెస్ట్ లో కూడా రాణించి మంచి కళాశాలలో సీట్ సాధించాలని కోరారు. ఈ ఇద్దరు విద్యార్థులు 2018లో %చీవీమీ%లో సెలెక్ట్ అయ్యారని వీరిలో సాదం రామకృష్ణ జిల్లా మొదటి ర్యాంక్ సాధిస్తూ కూడా సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో %ంఎ%ఎ% చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు,పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, వేడేపల్లి శ్రీనివాసరావు,కంచిపోగు ఆదాం, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, వేము రాములు, మహ్మద్ చాంద్ బేగం, గుంటుపల్లి రమాదేవి,%జీ% వీరయ్య, %ణ% కవిత, %ఎ% సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు నోటీసు ఇవ్వకుండా షెడ్డును తొలగించడం అమానుషం

### - భాజాపా సీనియర్ నాయకులు రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : జి.హెచ్.ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, మాదాపూర్ డివిజన్ మాతృశ్రీ నగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధి కోసం చేపలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తి పై కక్షసాధింపు చర్యగా ఏ లాంటి ముందస్తు నోటీసు లేకుండా అతని యొక్క షెడ్డును జిహెచ్ఎంసి అధికారులు తొలగించడం జరిగిందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవి కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక అధికార పార్టీ నాయకులకు, అధికారులు తొత్తులుగా మారి షెడ్డును తొలగించారని రవి కుమార్ యాదవ్ స్థానిక జోనల్ కమిషనర్ రవి కిరణ్ కి సంబంధిత అధికారులపై శనివారం నాడు ఫిర్యాదు చేయడం జరిగింది. షెడ్డును తొలగించిన విషయం తెలుసుకున్న ఎం.రవి కుమార్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విచ్చలవిడిగా డబ్బులు తీసుకొని పర్మిషన్స్ ఇస్తున్నారని నిరు పేదలను ఇబ్బంది పెడుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కేవలం బీజేపీ పార్టీకి పని చేశాడని శ్రీనివాస్ పై కక్ష కట్టి అతని షెడ్డును తొలగించారని తెలియజేశారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న జీహెచ్ఎంసీ అధికారుల పై చర్య తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లేష్, బాల కుమార్, భరత్, ప్రవీణ్ రెడ్డి , వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , కార్తీక్ రవీంద్ర, వేణుగోపాల్ రెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే పైళ్ల



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని లోతుకుంట గ్రామానికి చెందిన శీల అనురాధ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినందున ఆమె భర్త శీల ఐలయ్య కు టిఆర్ఎస్ పార్టీ భీమా రెండు లక్షల రూపాయల చెక్కును భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా తన క్యాంప్ ఆఫీసులో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్,మాజీ జెడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్,మండల రైతు కోఆర్డినేటర్ మమతా నరేందర్ రెడ్డి,లోతుకుంట అధ్యక్షులు నర్సింహ,మాజీ సర్పంచ్ ఐలయ్య,మహేష్, యాదయ్య,బాలక్రిష్ణా రెడ్డి, రమేష్,సాగర్ రెడ్డి,జాన్ రెడ్డి నర్సింహ లు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర మార్చి 27 ప్రజా పాలన ప్రతినిధి : శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బంజారా కాలనీ మధిర ఈ రోజు అన్నదానం దాతలు ఎర్రమల అరుణ కుమారి వాసంశెట్టి కోటేశ్వరరావు ధర్మపత్ని లక్ష్మీ ప్రియ గార్ల కుమారుడు సాయి తరుణ్ తేజ పుట్టినరోజు సందర్భంగాకోటేశ్వరరాగారుమాట్లాడుతూఅన్నదాన అన్నం పరబ్రహ్మ స్వరూపిణి నా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదానంపేదలకు వితరణ చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపా రూఅన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ అధ్యక్షుడు గోండేల ముత్తయ్య కటకం నరసింహారావు పుతుంబక కృష్ణ ప్రసాద్ గద్దం జ్యోతి వందనము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా టిఆర్ఎస్ పార్టీ

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 ( ప్రజా పాలన ): ప్రమాదవశాత్తు చనిపోయిన తెరాస కార్యకర్తల కుటుంబాలకు భీమా పథకం నుండి 2 లక్షల రూపాయల చెక్కును అందజేశామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోమిన్ పేట్ మండల పరిధిలో గల మేకవనంపల్లి గ్రామానికి చెందిన చాకలి గోపాల్, వికారాబాద్ మండల పరిధిలో గల పులిమద్ది గ్రామానికి చెందిన యాదవ రెడ్డిల కుటుంబ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తల కుటుంబాలకు టీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కష్టకాలంలో ఉన్న వారికి పార్టీ తరఫున సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ కు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు కమాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్ శశిధర్ రెడ్డి, నాయకులు వెంకట్, ఉపేందర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలి:జెడ్పిటిసి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని ఆరూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి స్థానిక జడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి పాఠశాల గోడలపైన చిత్రాలు వేయించడానికి తన సొంత నిధుల నుండి 15 వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భిక్షం కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని మరియు పరిసరాల పైన పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. అదేవిధంగా దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్లు జినుకల మల్లేశం,ఆవుల అంజయ్య వార్డు సభ్యులు పడిగం బాలమ్మ వైపాల్,బుర్ర నిర్మల నర్సింహా,ఆవుల చంద్రకళ సత్యనారాయణ,కసిరబోయినరుక్కమ్మ సాయిమల్లు, వేముల శాంతమ్మ ఎట్టయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బండారు నరసింహారెడ్డి,మాజీ సర్పంచులు జినుకల దానయ్య,పోలేపాక చెమ్మయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల స్వామి,నాయకులు సురకంటి సాయి,వెలిమినేటి పెంటయ్య,సంతోష్,మీసాల మత్స్యగిరి,బత్తిని వెంకటేశం,సాయిరెడ్డి,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# హోలీతో జరాభద్రం..!



హైదరాబాద్, మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:రంగుల పండుగ హోలీ సమీపిస్తోన్న వేళ, ప్రతి ఒక్కరూ అత్యంత ఆసక్తిగా వేడుకలలో పాల్గొనడానికి ఎదురుచూస్తున్నారు. అయితే రసాయనాలు ఉండే రంగుల బారి నుంచి కళ్లు కాపాడుకునేందుకు తగినన్ని జాగ్రత్తలను తీసుకోవాలి. ఇటీవలి కాలంలో, రంగులు తయారుచేయడానికి కూరగాయలు, ఎండిన పూల నుంచి తీసిన రంగులను వాడటం లేదు. వాటికి బదులుగా సింథటిక్ రసాయన రంగులను వినియోగిస్తున్నారు. ఇవి నేత్ర దృష్టి పరంగా ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. అందువల్ల, తగిన జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంది లేదంటే, దురద మరియు/లేదా ఎలర్జీలు, ఇన్‌ఫెక్షన్లు వంటి వాటితో బాధపడాల్సి వస్తుంది. కొన్నిసార్లు తాత్కాలిక అంధత్వమూ రావొచ్చు. అందువల్ల వేడుకలను బాధ్యతాయుతంగా జరుపుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

హోలీ ఆడేముందు మీరు పరిగణలోకి తీసుకుని ఆచరించాల్సిన, ఆచరించ కూడని కొన్ని అంశాల జాబితా

చేయాల్సిన అంశాలు:

1. నూనె రక్షణ

కళ్ల చుట్టూ ఉన్న చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. కొబ్బరి నూనె లేదా బాదం నూనెను మీరు బయటకు వెళ్లే ముందు రానుకోవడం చేస్తే చర్మం పాడవకుండా కాపాడబడుతుంది.

2. షేడ్స్ వినియోగించండి

ఆకర్షణీయంగా మీరు కనబడేందుకు సహాయం చేయడం మాత్రమే కాదు, మీ కళ్లకు తగిన రక్షణను సైతం షేడ్స్ అందిస్తాయి. ఎవరైనా రంగులను మీ కళ్లలో కొట్టేందుకు ప్రయత్నిస్తే ఈ షేడ్స్ మీ కళ్లలోకి ఆ రంగులు చేరకుండా అడ్డుకుంటాయి. ఈ షేడ్స్‌లో ప్రొటెక్టివ్ గ్లాస్‌లు, సన్‌గ్లాసెస్ లేదా ప్లెయిన్ గ్లాస్‌లు అయినా రక్షణ అందిస్తాయి. రంగులు కళ్లలో చేరకుండా ఉండేందుకు సైతం ఇది సహాయపడుతుంది.

3. కళ్లు మూస్తూ తెరుస్తుండటం, శుభ్రం చేయడం

ఒకవేళ రంగులు కళ్లలో పడితే దాన్ని వీలైనంతగా తొలగించడం అత్యంత కీలకం. ఒకవేళ రంగులు మీ కంటిలో చేరితే, వెంటనే కళ్లను పరిశుభ్రమైన లేదా తాగునీటితో పలుమార్లు కడగాలి. ముఖం కిందకు దించి, నెమ్మదిగా మీ కళ్లను మీ అరచేతిలో నింపుకున్న నీటిలో ఉంచి శుభ్రపరచడానికి ప్రయత్నించాలి. తరచుగా కళ్లు మూసి చేయడం మరియు మీ కళ్లను పైకి, క్రిందకు తిప్పడం ద్వారా రంగులను వీలైనంత వరకూ తొలగించవచ్చు. అలాగని మీ కళ్లలోని నేరుగా నీరు పోయడం చేయరాదు. అలా చేస్తే అది ఇంకా ప్రమాదకరంగా మారవచ్చు. మీ జుట్టు ముడివేసుకుని, దానిపై టోపీ పెట్టడం సూచనీయం. తద్వారా రంగు నీళ్లు మీ జుట్టు ద్వారా కళ్లలోకి చేరే ప్రమాదం నివారించవచ్చు. హోలీ ఆడినప్పుడు కళ్లలో రంగులు పడితే కంటికి ఇన్‌ఫెక్షన్లు కలిగించడంతో పాటుగా ఎలర్జీలు కూడా కలిగించవచ్చు. ఈ సమయంలో మీ కళ్లను తెరిచి ఉంచడానికి ప్రయత్నించడం మంచిది.

4. డాక్టర్‌ను సంప్రదించండి

ఒకవేళ మీ కళ్లు ఎర్రబారి, అది పోకపోయినా లేదంటే ఒకవేళ కళు దురదలు పెడుతున్నా, కళ్ల నుంచి నీరు వస్తున్నా, మీకు అసౌకర్యంగా ఉన్నా లేదంటే రక్తస్రావం అవుతున్నా తక్షణమే కంటి చికిత్స నిపుణులను సంప్రదించడం చేయాలి.

5. అప్రమత్తంగా ఉండండి

కంటికి దగ్గరగా ఎక్కడా కూడా రంగులు పడకుండా జాగ్రత్త పడటం ప్రయోజనకరం. అయితే, అది అన్ని వేళలా సాధ్యం కాదు. అందువల్ల, ఒకవేళ ఎవరైనా మీ మొహంపై రంగులు జల్లే పరిస్థితిలో ఉంటే మీ కళ్లు, పెదాలను గట్టిగా మూసి వేయండి.

చేయకూడనివి:

1. కళ్లను నలుపరాదు

హోలీ ఆడేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన అతి ముఖ్యమైన అంశం కళ్లను నలుపకపోవడం. ఈ కళ్లను తాకడం లేదా తరచుగా వాటిని నలపడం చేయరాదు. అలా చేస్తే నేత్ర దృష్టిని కోల్పోవడం లేదా చికాకు కలిగించడం జరగవచ్చు.

2. నీటి బెలూన్స్ నిరోధించాలి

నీటి బెలూన్స్‌కు దూరంగా ఉండాలి. ఇవి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో పాటుగా కళ్లకు తీవ్ర గాయాలను సైతం కలిగించే ప్రమాదం ఉంది. ఈ కారణంగా రక్తస్రావం, కంటి లోపల కటకాలు స్థానభ్రంశం కావడం, మాక్యులర్ ఎడెమా లేదా రెటీనా నిర్లిప్తంగా మారడం జరుగవచ్చు. ఈ కారణం చేత కంటి చూపు కోల్పోవడం లేదా మొత్తానికి కంటినే కోల్పోవడం కూడా జరుగవచ్చు. ఈ తరహా సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే ఆప్తమాలజిస్ట్‌ను సంప్రదించవలసి ఉంటుంది.

3. కళ్లలో పడిన పదార్థాలను తొలగించడం

మీ కళ్లలో పడిన ఏదైనా వస్తువు లేదంటే పదార్థాలను హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్ వినియోగించి తీయడానికి ప్రయత్నించవద్దు. ఇలా చేస్తే పరిస్థితులు మరింతగా దిగజారే ప్రమాదం ఉంది.

4. కాంటాక్ట్ లెన్స్‌లు వాడవద్దు

కాంటాక్ట్‌లెన్స్‌లు వాడటం చేయరాదు. దీనికి బదులుగా డెయిలీ డిస్పోజబుల్ తరహా వాటిని వాడవచ్చు. కాంటాక్ట్ లెన్స్ వల్ల మంచి కన్నా చెడు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉంది. కాంటాక్ట్ లెన్స్‌లో నీటిని పీల్చుకునే లక్షణాలు ఉన్నాయి మరియు కంటిలో పడిన రంగు నీళ్లను సైతం అది పీల్చుకోవడం వల్ల అలర్జీలు మరియు ఇన్‌ఫెక్షన్లు వచ్చేందుకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తుంది. మరింత మార్గనిర్దేశనం కోసం మీ కాంటాక్ట్‌లెన్స్ స్పెషలిస్ట్‌ను సంప్రదించండి. కళ్లద్దాలను ధరించే వారు హోలీ ఆడుతున్న సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉంది. కంటి అద్దాలను ధరించే వారు హోలీ సమయంలో కొన్ని సమస్యలను ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ వారు కంటిఅద్దాలను ధరిస్తే, రంగులు వాటి కంటి అద్దాలపై నిలిచిపోయే ప్రమాదం ఉంది. రిమ్‌లెస్ కంటి అద్దాలు అతి సులభంగా పగిలిపోయే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల, వారు కంటి అద్దాలను వాడకపోవడం ఉత్తమం. హోలీ పండుగను సంపూర్ణంగా ఆస్వాదించండి కానీ ఈ సూచనలు మాత్రం పాటించండి. తద్వారా మీతో పాటుగా మీ ప్రియ మైన వారు కూడా సురక్షితంగా ఉండగలరు. సంతోషంగా ఉండండి. జీవితాన్ని రంగులమయం చేసుకోండి.

## సర్వే దారెటు..?

హైదరాబాద్, మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీలో ఆయన సీనియర్ నేత. కేంద్ర మంత్రిగానూ పనిచేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఓ రేంజ్‌లో హవా చాటారు. ఇప్పుడు ఎందుకో సైలెంట్ అయ్యారు. మధ్యలో వేరేపార్టీ వాళ్లు వచ్చి పలకరించినా.. ఆ మేరకు చప్పుడు లేదు. ఇంతకీ ఆయన దారెటు? సర్వే సత్యనారాయణ. కాంగ్రెస్‌లో ఆయనకంటూ ప్రత్యేక స్థానం ఉండేది. ఈ మధ్య ఎందుకో పెద్దగా యాక్టివ్‌గా లేరు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తానే ముఖ్యమంత్రి అభ్యర్థిని అని గతంలో ప్రకటించిన నాయకుడు.. ఈ మధ్య జరిగిన ఏ ఎన్నికల్లోనూ కనిపించలేదు. ప్రచారంలో సర్వే మాటే లేదు. మధ్యలో ఆయన కండువా మార్చేస్తున్నారని చర్చ జరిగింది. కానీ.. అలాంటి చర్చలకు స్పందించకుండా మౌనంగా ఉండిపోయారు. దాంతో సర్వే ఎందుకు సైలెంట్ అయ్యారు? ఆయన భవిష్యత్ కార్యాచరణ ఏంటి? అని కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. ఆయన అల్లుడు మాత్రం టీఆర్ఎస్ కండువా కప్పుకొని కారులో రయ్‌మని తిరుగుతున్నారు. ఉఊఓఅ ఎన్నికల సమయంలో సర్వేతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, మాజీ ఎంపీ వివేక్ తదితరులు సమావేశమయ్యారు. బీజేపీలోకి రావాలని ఆహ్వానించారు. అప్పటికప్పుడు నిర్ణయం తీసుకోలేకపోయినా.. ఆలోచిస్తాను అని చెప్పి దాటవేశారు. కాకపోతే లోకల్ లీడర్లతోపాటు సెంట్రల్ బీజేపీ లీడర్స్ తనతో టచ్‌లో ఉన్నారని.. కొన్ని ముఖ్యమైన అంశాలపై క్లారిటీ కోసం ఎదురు చూస్తున్నట్టు కమలానికి పాజిటివ్ సిగ్నల్స్ ఇచ్చారు. అయితే కాంగ్రెస్‌లో కొనసాగలేక.. బీజేపీలో చేరే విషయంలో క్లారిటీ రాక అక్కడే ఆగిపోయినట్టు చెవులు కొరుక్కుంటున్నారు. సర్వే సత్యనారాయణ గతంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా, రెండుసార్లు మల్కాజ్‌గిరి ఎంపీగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. కంటోన్మెంట్ బోర్డు సమావేశాలను కనుసైగలతో శాసించేవారు. అలాంటి సర్వే.. కిందటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసినా గెలవలేదు. కాంగ్రెస్‌లో రాజకీయాలు కుళ్లు కుతంత్రాలతో నిండిపోయాయని చెబుతూ పార్టీ వైపు వెళ్లడం మానేశారట. అలా అయితే కాషాయ కండువా కప్పేసుకోవచ్చు కదా అంటే.. ఏ నిర్ణయం తీసుకోరు. కాంగ్రెస్‌లో పెద్ద పదవులు అనుభవించిన తరుణంలో.. బీజేపీలో కూడా ఆ స్థాయిలో పదవి ఇస్తే బాగుండు అని అనుకుంటున్నారట సర్వే. ఆ మధ్య జరిగిన ఎన్నికల్లో బీజేపీ నేతలతో కలిసి వెళ్లి ఓటు వేసి వచ్చారు. ఆనాడు ఆయన్ని అనుసరించిన బీజేపీ నేతల్లో ఒకరు ఆయన ప్రియ శిష్యుడు.. ఇంకొకరు కార్పొరేటర్. ఇవన్నీ చూసిన వారు ఆయన అడుగులు కమలం శిబిరంవైపే పడుతున్నట్టు చెవులు కొరుక్కుంటున్నారు. అయితే.. అమ్మ కరుణించి తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలిస్తే ఏలేందుకు కూడా సర్వే సిద్ధంగా ఉన్నారట. దాంతో సర్వే దారెటు అని అంతా చర్చించుకుంటున్నారు.

## సాగర్ ఉప ఎన్నికకు బీజేపీ ఇన్‌చార్జిలు

హైదరాబాద్: నాగార్జునసాగర్ ఉప ఎన్నికలో తమ పార్టీ తరపున ప్రచారం నిర్వహించడానికి వీలుగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు ఇన్‌చార్జిలను బీజేపీ నియమించింది. నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ చాడా సురేష్ రెడ్డిలను నియమించింది. తిమ్మాపూర్ మండల ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే యండల లక్ష్మీనారాయణ, నిడమనూరు మంబల ఇన్‌చార్జిగా విజయపాల్ రెడ్డి, హాలియా మండల ఇన్‌చార్జిగా విజయరామారావు, అనుముల మండల ఇన్‌చార్జిగా చంద్రశేఖర్, తిరుమలగిరి మండల ఇన్‌చార్జిగా పెద్దిరెడ్డి, నందికొండ మండల ఇన్‌చార్జిగా పి.మోహన్ రెడ్డి, పెద్దవూర మండల ఇన్‌చార్జిగా ఎం.ధర్మారావు, గుర్రంపోడు మండల ఇన్‌చార్జిగా కూన శ్రీశైలం గౌడ్, మాడ్గులపల్లి మండల ఇన్‌చార్జిగా కాశీపేట లింగయ్యలను నియమించింది. ఈ ఇన్‌చార్జిలంతా తమకు కేటాయించిన ప్రాంతాలలో పార్టీ తరపున ప్రచార బాధ్యతలను నిర్వర్తిస్తారు.

## ఏప్రిల్ 9న క్లారిటీ ఇస్తారా..?



ఖమ్మం, మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:వైఎస్ షర్మిల శిబిరం నుంచి పాలేరు మాట వినిపించగానే ఖమ్మం రాజకీయ వర్గాలు అలర్ట్ అయ్యాయి. ఇంతకీ ఆమె పాలేరును ఎంచుకుంటారా? ఈ నియోజకవర్గంపై నమ్మకమా? అభిమానుల ఒత్తిడా? షర్మిల అండ్ కో పాలేరుపై వేసుకుంటున్న లెక్కలేంటి? తెలంగాణలో వైఎస్ షర్మిల పెట్టబోయే పార్టీకి ఖమ్మం వేదిక కానుంది. ఏప్రిల్ 9న లక్షమంది సమక్షంలో పార్టీ పేరును, జెండాను, అజెండాను ప్రకటించాలన్నది ప్లాన్. పార్టీ ప్రయాణానికే కాకుండా తెలంగాణలో రాజకీయంగా వేళ్లానుకోవడానికి కూడా ఖమ్మంను బేస్ చేసుకోబోతున్నట్టు ఇప్పుడిప్పుడే స్పష్టమవుతోంది. ఇందుకు గతంలో ఈ జిల్లాలో వచ్చిన ఫలితాలను గీటురాయిగా భావిస్తున్నట్టు సమాచారం. ఏపీకి సరిహద్దు ప్రాంతంగా ఉండటం, జిల్లాలోని గిరిజనుల్లో వైఎస్ పట్ల ఉన్న అభిమానం కలిసి వస్తుందని భావిస్తున్నారట. 2014 ఎన్నికల్లో వైసీపీ ఖమ్మం ఎంపీ సీటుతోపాటు మూడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది. మరో రెండు స్థానాల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయింది. ఇప్పటికీ అక్కడ వైసీపీతోపాటు వైఎస్ అభిమానులు ఉన్నారని షర్మిల శిబిరం బలంగా నమ్ముతోంది. ఇదే సమయంలో పాలేరును షర్మిల ఎంచుకోవాలన్న డిమాండ్ ఆసక్తి రేకెత్తిస్తోంది. పాలేరులో కాంగ్రెస్‌కు బలమైన కేడర్ ఉంది. చంద్రశేఖర్, దివంగత రామిరెడ్డి వెంకటరెడ్డితోపాటు, ఇప్పుడు టీఆర్ఎస్‌లో ఉన్న కందాల ఉపేందర్‌రెడ్డి సైతం కాంగ్రెస్ నుంచి గెలిచినవాళ్లే. వీళ్లంతా కాంగ్రెస్ నేతలుగా, వైఎస్ శిష్యులుగా ఉన్నారు. అందుకే పాలేరు నుంచి పోటీ చేయాలని షర్మిలపై అభిమానులు ఒత్తిడి తెస్తున్నారట. వైఎస్ఆర్‌కు పులివెందుల ఎలానో.. మీకు పాలేరు అలాగే అని రెడ్డి, లంబాడా సామాజికవర్గాలకు చెందిన వారు షర్మిలకు చెబుతున్నారట. దానికి ఆమె అవును అనలేదు.. కాదు అని అనలేదు. కానీ.. ఆమె మౌనం అంగీకారమని అభిమానులు ప్రచారం మొదలు పెట్టేశారు. వచ్చే ఎన్నికల్లో పాలేరు నుంచే పోటీ చేస్తారనే చర్చకు శ్రీకారం చుట్టేశారు. ఒకవేళ షర్మిల పాలేరు నుంచి పోటీ చేస్తే బలాబలాలు ఎలా ఉంటాయి అనే లెక్కలు మొదలయ్యాయి. పాలేరులో కమ్మ సామాజికవర్గం ఓట్లు ఎక్కువ. కానీ అక్కడ రాజకీయం చేసేది మాత్రం రెడ్డి సామాజికవర్గం వారే. గిరిజన సామాజికవర్గం ఆశీస్సులు తప్పకుండా ఉంటాయని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో షర్మిల పోటీ చేస్తే.. ఆమెపై వైఎస్ అభిమానిగా ముద్రపడ్డ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి టీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తారా? కందాల వర్గం ఎటు మొగ్గు చూపుతుంది? కాంగ్రెస్‌ను వీడి కారెక్కినా కందాల వర్గం ఆయనతోనే ఉందట. అలాంటప్పుడు కందాలను కాదని షర్మిలకు జైకొట్టే వీలుందా అని కొందరు ఆరా తీస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం షర్మిల అండ్ కో ఫోకస్ అంతా ఏప్రిల్ 9న నిర్వహించే ఖమ్మం సభపైనే ఉంది. ఆ రోజు పార్టీ ప్రకటనతోపాటు వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేసేది షర్మిల వెల్లడిస్తారో లేదో తెలియాలి. అలాగే ఆమె నోటి నుంచి పాలేరు ప్రస్తావన వస్తే సమీకరణాలు ఎలా మారతాయో కూడా చూడాలి.

## వరంగల్ లో డివిజన్లు రాజకీయం




వరంగల్, మార్చి 27, ప్రజాపాలన ప్రతినిధి:ఎన్నికలకు సిద్ధమవుతున్న గ్రేటర్ వరంగల్‌లో డివిజన్ల పునర్విభజన దుమారం రేపుతోందా? రాజకీయ ఒత్తిళ్ల మేరకు మార్పులు చేర్పులు చేశారన్న ఆరోపణల్లో నిజమెంత? అభ్యంతరాల మేరకు చర్యలు తీసుకునే అవకాశం ఉందా? అసలు ముసాయిదా విడుదలకు ముందు ఏం జరిగింది? గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కసరత్తులో భాగంగా డివిజన్ల పునర్విభజన ముసాయిదా విడుదలైంది. 58 ఉన్న డివిజన్లు 66కు పెరుగుతున్నాయి. డివిజన్ల పెంపు వరకు బాగానే ఉన్నా.. ముసాయిదా విడుదలతో పార్టీలు ఒక్కసారిగా అలర్ట్ అయ్యాయి. అందరి అంచనాలు పటాపంచలు కావడంతో మాజీ కార్పొరేటర్లు.. టికెట్ ఆశిస్తున్నవారు.. పార్టీల నాయకులు కంగుతిన్నట్టు ప్రచారం జరుగుతోంది. ముసాయిదా రూపకల్పన సమయంలోనే పెద్ద హైడ్రామా నడిచినట్టు చెవులు కొరుక్కుంటున్నారు. ఓరుగల్లు చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా డీలిమిటేషన్‌లో రాజకీయ జోక్యం పెరిగిందట. అధికారపక్ష నేతల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గారని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఒకానొక దశలో అధికారులు సైతం ఇరకాటంలో పడినట్టు టాక్. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు ఆగమేఘాలపై హైదరాబాద్ వెళ్లి.. అక్కడ రాజకీయ నేతలను కలిసిన తర్వాత.. వారి సూచనల మేరకు ముసాయిదాలో మార్పులు చేశారనే చర్చ జోరందుకుంది. సోమవారం సాయంత్రానికి ముసాయిదా పూర్తికావడంతో మంగళవారం ఉదయం రిలీజ్ చేద్దామని అనుకున్నారట. కానీ.. మాజీ కార్పొరేటర్లు కొంత కూపీ లాగి.. పార్టీ నేతలకు సమాచారం చేరవేశారట. అప్పటి నుంచి కథ అనేక మలుపులు తిరిగిందని టాక్. మంగళవారం సాయంత్రం వరకు ముసాయిదాలో అనేక మార్పులు జరిగినట్టు సమాచారం. ఇన్నాళ్లూ తోకజాడించిన కార్పొరేటర్లకు చెక్ పెట్టడమే లక్ష్యంగా డివిజన్ల పునర్విభజన జరిగిందట. అలాగే తమకు అనుకూలంగా ఉన్నవారిని కార్పొరేటర్లగా గెలిపించుకునేలా మార్పులు సూచించారట. ఎట్టకేలకు మంగళవారం రాత్రి ముసాయిదా విడుదల కావడంతో మార్పులపైనే అన్ని వర్గాల్లోనూ చర్చ మొదలైంది. ఈ ముసాయిదాపై అభ్యంతరాలు వెల్లడించానికి ఈ నెల 23 వరకు సమయం ఇచ్చారు. దీంతో పరిస్థితిని అనుకూలంగా మలుచుకునేందుకు కొందరు నాయకులు కసరత్తు మొదలుపెట్టారట. విపక్ష పార్టీలు సైతం అస్త్రశస్త్రాలను, అభ్యంతరాలను పెద్ద ఎత్తున సమర్పించడానికి కుస్తీ ప్రారంభించినట్టు తెలుస్తోంది. ఒకవేళ అధికారులు తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోతే కోర్టు తలుపు తడతామనే హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి. డివిజన్ల పునర్విభజన కసరత్తు కొలిక్కి వస్తే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అభ్యర్థుల ఎంపిక.. ప్రచారం కోసం ఇప్పటి నుంచే నేతలు ఒక ప్లాన్ వేసుకుని ఉన్నారు. కానీ.. ముసాయిదా దగ్గరే ఓరుగల్లు రాజకీయం హీటెక్కుతోంది. మరి.. 23 తర్వాత వరంగల్ పాలిటిక్స్ ఎలాంటి మలుపు తీసుకుంటాయో చూడాలి.

# జక్కన్న ఏమో అలా తారక్ ఏమో ఇలా!






రామ్ చరణ్ అలియాస్ రామరాజు బర్త్ డే సెలబ్రేషన్స్ గత రెండు రోజులుగా పీక్స్ కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఒకరోజు ముందే చెర్రీకి ఉపాసన అదిరిపోయే కానుకలివ్వడం మురిపెంగా వాటి వివరాలను సోషల్ మీడియాల్లో పంచుకోవడం ఆకర్షించింది. నేటి ఉదయం మెగాస్టార్ చిరంజీవి హ్యాపీ బర్త్ డే మై బోయ్ అంటూ ఎమోషనల్ విషెస్ చెప్పడం అభిమానుల్ని ఆకట్టుకుంది. ఇంతకీ ఆర్.ఆర్.ఆర్ దర్శకుడు రాజమౌళి నుంచి విషెస్ అందాయా? తన స్నేహితుడు ఎన్టీఆర్ నుంచి ఎలాంటి గిఫ్ట్ అందింది? అంటే.. దానికి ఇవిగో ఇవే ప్రూఫ్ లు. ఆర్.ఆర్.ఆర్ సెట్లో దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి స్వయంగా బర్త్ డే కేక్ కట్ చేయించి చెర్రీకి తినిపించిన ఫోటో వైరల్ గా మారింది. జక్కన్నకు చరణ్ అంటే ఎంతటి ప్రేమాభిమానాలో ఈ ఫోటోనే సాక్ష్యం. రెండేళ్ల పాటు తన ప్రాజెక్ట్ కోసం చెర్రీని లాక్ చేసి ఇలా కేక్ తినిపిస్తాడా? అంటూ అభిమానులు తమదైన శైలిలో ఫన్నీగా సెటైర్ వేస్తున్నారు. జక్కన్న-దానయ్య-కార్తికేయ - సెంథిల్ టీమ్ సెట్లో చెర్రీతో బోలెడంత ఫన్ మూవ్ మెంట్ ని ఎంజాయ్ చేశారని తాజా ఫోటోలు చెబుతున్నాయి. మరోవైపు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తనదైన శైలిలో విషెస్ తెలిపారు. ధైర్యవంతుడు.. నిజాయితీపరుడు.. నీతిమంతుడు.. అతడే నా సోదరుడు రామ్చరణ్! అంటూ తారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం మనకు గొప్పగా ఉండబోతోందంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. చిట్టిబాబు పాలిట రామలక్ష్మి అక్కినేని వారి కోడలు సమంత కూడా శుభాకాంక్షలు తెలిపారు. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కూడా హ్యాపీ బర్త్డే మై స్వీట్ బ్రదర్ అంటూ బర్త్ డే విషెస్ తెలిపారు. బుట్ట బొమ్మ పూజ హెగ్డే.. రంగమ్మత్త అనసూయ ఇతర సెలబ్రిటీలు చరణ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# అమెరికా స్టాక్స్ ఎక్స్ఛేంజ్ బిల్డింగ్‌పై రామ్‌చరణ్ కటౌట్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 36వ బర్త్ డే సెలబ్రేషన్స్ మెమరబుల్ గా జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అట్టహాసంగా సాగుతున్న వేడుకలు.. విదేశాలకూ విస్తరించాయి. ఏకంగా అమెరికాలోని న్యూయార్క్ టౌన్ స్క్వేర్ వద్ద కళ్లు చెదిరిపోయే రామ్ చరణ్ కటౌట్ తో బర్త్ డే గ్రీటింగ్స్ వెలువడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న మెగా అభిమానుల ఆనందానికి హద్దుల్లేకుండా పోతున్నాయి. శుక్రవారం సాయంత్రం నుంచే మొదలైన చెర్రీ బర్త్ డే సెలబ్రేషన్స్.. శనివారం నాటికి పీక్ స్టేజ్ కు చేరాయి. ఈ హ్యాపీ అకేషన్ లో చెర్రీకి శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. రెండు రోజులుగా ఈ గ్రీటింగ్స్ జడిలో తడిసి ముద్దవుతున్నాడు రామ్ చరణ్. కాగా.. ఏకంగా అమెరికాలోని నాస్డాక్ బిల్డింగ్ గా పిలిచే అమెరికా స్టాక్స్ ఎక్స్ఛేంజ్ భవనంపై రామ్ చరణ్ కటౌట్ ఆవిష్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ అత్యున్నత గౌరవానికి మెగా ఫ్యాన్స్ ఉప్పొంగి పోతున్నారు. గతంలో బాలీవుడ్ బాద్షా షారూక్ కటౌట్ ను ప్రతిష్టాత్మకమైన దుబాయ్ బుర్జ్ ఖలీఫా పై ఆవిష్కరించారు. ఇప్పుడు అలాంటి గౌరవం రామ్ చరణ్ కు దక్కడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్‌గా శుక్రవారం సాయంత్రం లోని అల్లూరి ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఉదయం ఆచార్య టీమ్ సిద్ధ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేసింది. ఈ రెండు పోస్టర్లలోని రామ్‌చరణ్ రూపం ఆకట్టుకోవడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఇప్పుడు అమెరికా కటౌట్ గురించి తెలియడంతో గాల్లో తేలిపోతున్నారు. మొత్తానికి చెర్రీ బర్త్ డే సెలబ్రేషన్స్ అంబరాన్ని తాకేశాయి.

# హీరో పిలిచాడట.. ముంబై ఫ్లైట్ ఎక్కేస్తున్న బుట్టబొమ్మ..!



ప్రస్తుతం టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా కంటిన్యూ అవుతోంది పూజా హెగ్డే. 'అల వైకుంఠపురములో' చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడంతో.. ఈ అమ్మడి క్రేజ్ పీక్ స్టేజ్ కి చేరింది. రెబల్ స్టార్ ప్రభాస్ తో కలిసి నటిస్తున్న స్వచ్ఛమైన ప్రేమకావ్యం 'రాధే శ్యామ్' విడుదలకు సిద్ధమవుతోంది. ఇటు కోలీవుడ్ లోనూ సత్తా చాటుతోంది బుట్టబొమ్మ. స్టార్ ఇళయదళపతి విజయ్ 65వ సినిమాలో ఈ బ్యూటీ ఛాన్స్ కొట్టేసింది. యంగ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ మూవీలో.. పూజాహెగ్డేను ఫైనల్ చేసినట్లు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అఫీషియల్ గా ఈ మధ్యనే అనౌన్స్ చేసింది. ఈ ఛాన్స్ తో ఎంతో హ్యాపీగా ఉన్నట్టు ప్రకటించింది పూజా. ఇప్పుడు తన నెక్స్ట్ బాలీవుడ్ మూవీ షూట్ కోసం ముంబై ఫ్లైట్ ఎక్కబోతోందట పూజా. సల్మాన్ హీరోగా ఫర్హాద్ సంజీ డైరెక్షన్లో తెరకెక్కుతున్న 'కబీ ఈద్ కబీ దివాళి' సెట్లో అడుగు పెట్టబోతోందట ఈ చిన్నది. ఈ మూవీలో సల్మాన్ బ్రదర్ ఇన్ లా ఆయుష్ శర్మతోపాటు జహీర్ ఇక్బాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నట్టు సమాచారం. కాగా.. ఈ మూవీ షూట్ ను శరవేగంగా కంప్లీట్ చేయాలని చూస్తున్నాడట సల్లూ భాయ్. టైగర్-3 తోపాటు 'కబీ ఈద్ కబీ దివాళి' చిత్రాన్ని కూడా పార్ లాల్ గా షూట్ చేయాలని ఫిక్స్ అయినట్టు సమాచారం. డేట్స్ అడ్జెస్ట్ చేసుకుంటూ రెండు సినిమాలను ఏకకాలంలో ఫినిష్ చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. సాజిద్ నడియావాలా నిర్మిస్తున్న ఈ చిత్రం.. తమిళ హిట్ మూవీ 'వీరం' రీమేక్ అనే రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి.

# అన్నతో కలిసి సితార అండర్ వాటర్ సాహసాలు




అన్న గౌతమ్ కృష్ణతో కలిసి సితార అండర్ వాటర్ సాహసాలు షాకిస్తున్నాయి. సీతాపాప ఎలాంటి భయం బెరుకు లేకుండా నిరంతరం అడ్వెంచర్స్ ని ఆస్వాధిస్తున్నా.. మరీ అంత లోతులో స్విమ్ చేస్తూ ఇలా సాహసం చేయడం నిజంగానే ఫ్యాన్స్ ని టెన్షన్ పెడుతోంది. అయితే ఈ ఏడాది సితార అడ్వెంచర్స్ లిస్ట్ పరిశీలిస్తే ఎలాంటి టెన్షన్స్ అవసరం లేదని అర్థమవుతోంది. ఇంతకు ముందు డాడీ మహేష్ తో కలిసి దుబాయ్ వెళ్లిన గౌతమ్ - సితార అక్కడ ఎడారిలో.. డీప్ సీ వాటర్ లో సాహసాలు చేశారు. కఠినమైన ఎడారిలో మోటార్ రైడింగ్ సాహసాలతో పాటు సముద్రంలో డైవ్ చేసి ఆశ్చర్యపరిచారు. అన్నాచెల్లెళ్ల సాహసం ప్రముఖంగా ఘట్టమనేని అభిమానుల్లో చర్చకు వచ్చింది. ఇప్పుడు స్విమ్మింగ్ పూల్ లో నీటి అడుగున సీతా పాప సాహసం షాకిస్తోంది. తన అన్న గౌతమ్ తో కలిసి సితార పూల్ లో నీటి అడుగుకు చేరుకుని స్విమ్ చేస్తోంది. స్విమ్మింగ్ పూల్ లో లోతులో సాహసం.. అన్నయ్యతో కలిసి సితార ఘట్టమనేని..!! అంటూ నమ్రత వెల్లడించారు. పూల్ డే.. స్విమ్ క్లాక్ పేరుతో హ్యాష్ ట్యాగుల్ని ఈ ఫోటోలకు జోడించారు. ప్రస్తుతం ఈ రేర్ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. అన్నాచెల్లెళ్ల సాహసాలపై మహేష్ అభిమానుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

# 'అరణ్య' ఫలితం ముందే తెలిసినట్లుంది



రానా ప్రధాన పాత్రలో నటించిన అరణ్య సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా నిడివి మొదట మూడు గంటలకు కాస్త తక్కువ ఉండేనట. అంత నిడివితో సినిమా అంటే ఖచ్చితంగా ప్రేక్షకులు బోర్ ఫీల్ అవుతారనే ఉద్దేశ్యంతో దాదాపుగా 30 నిమిషాలను కట్ చేశారట. దర్శకుడు ఫైనల్ చేసిన రన్ టైమ్ నుండి నిర్మాత సురేష్ బాబు సన్నిహితులతో చర్చించి దాదాపుగా అరగంట పాటు కట్ చేసి సినిమా సేవ్ చేసే ప్రయత్నం చేశాడని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. కంటెంట్ బాగుంటే మూడు గంటలు అయినా చూస్తారని ఇంతకు ముందు సినిమాల విషయంలో నిరూపితం అయ్యింది. అరణ్య సినిమా కంటెంట్ తేడా కొట్టడం వల్లే సురేష్ బాబుకు అనుమానం వచ్చి తగ్గించే ప్రయత్నం చేశారని.. ట్రిమ్ చేయడం వల్ల కాస్త అయినా ప్రయోజనం ఉంటుందని ఆయన భావించి ఉంటాడు అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. అరణ్య సినిమాకు విమర్శకుల నుండి మంచి ప్రయత్నం అంటూ పాజిటివ్ రివ్యూలు వస్తున్నాయి. ఇలాంటి పాత్రను.. ఇలాంటి సినిమాను చేసేందుకు ముందుకు వచ్చిన రానాను అభినందించకుండా ఉండలేం. కాని ఇప్పుడు ప్రేక్షకులు ఎంటర్ టైన్మెంట్ ను కోరుకుంటున్నారు. ఇలాంటి డాక్యుమెంటరీ టైమ్ సినిమాలను జనాలు ఆధరించే రోజులు లేవు. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఇలాంటి సినిమాలను ఎట్టి పరిస్థితుల్లో ఆధరించే పరిస్థితి లేదని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కమర్షియల్ మూవీకి అలవాటు పడ్డ తెలుగు ప్రేక్షకులు అరణ్య సినిమా గురించి పాజిటివ్ గా మాట్లాడుకుంటున్నారు తప్ప చూసేందుకు మాత్రం ఆసక్తి చూపడం లేదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. 30 నిమిషాలు తగ్గించినా కూడా ఫలితం అటు ఇటుగానే ఉందంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989